## విలేఖరులు కావలెను

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:10 | బుధవారం ఆగస్ట్ 19, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మన స్టాక్‌మార్కెట్‌ను

## కొల్లగొట్టిన జేన్‌స్ట్రీట్‌కు ఊహించని షాక్

- అమెరికా ట్రేడింగ్ సంస్థ జేన్‌స్ట్రీట్‌కు భారీ నష్టం
- హెడ్జ్‌ఫండ్ పెట్టుబడులు దెబ్బతినడంతో జేన్‌స్ట్రీట్‌పై ప్రభావం
- ఒక్క నెలలోనే పోర్ట్‌ఫోలియో విలువలో భారీ పతనం




## శాన్‌డిస్క్, మైక్రాన్ షేర్ల పతనంతో భారీ నష్టాలు

'పొట్టోడిని పొడుగోడు కొడితే.. పొడుగోడిని పోచమ్మ కొట్టిందంట'.. సరిగ్గా ఈ సామెత అమెరికాకు చెందిన ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ జేన్‌స్ట్రీట్‌కు సరిపోతుందేమో. భారత స్టాక్ మార్కెట్‌ను కొల్లగొట్టి దేశంలో నిషేధం ఎదుర్కొన్న ఈ సంస్థకు.. వాల్‌స్ట్రీట్‌లో తాజాగా గట్టి షాక్ తగిలింది. నేరుగా ఈ కంపెనీ నష్టపోనప్పటికీ.. నమ్మి పెట్టుబడి పెట్టిన ఓ హెడ్జ్‌ఫండ్ భారీగా నష్టపోవడంతో జేన్‌స్ట్రీట్‌కూ భారీగానే నష్టం వాటిల్లింది. వక్రమార్గంలో భారత స్టాక్ మార్కెట్‌ను మోసం చేసిన ఈ సంస్థకు.. ఏడాది తిరగకముందే అంతకు రెండు, మూడింతలు నష్టపోవడం గమనార్హం. ఇంతకీ ఏం జరిగిందంటే?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిశోధకుడైన 24 ఏళ్ల లియోపోల్డ్ ఆస్చెన్‌బ్రెన్నర్ ఆస్చెన్‌బ్రెన్నర్ సిట్యువేషనల్ అవేర్‌నెస్ పేరిట హెడ్జ్ ఫండ్‌ను స్థాపించాడు. 19 ఏళ్లకే కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడైన ఈయన.. గతంలో ఎఫ్‌టీఎక్స్, ఓపెన్‌ఏఐలలో పనిచేశాడు. అయితే, సెమీకండక్టర్ షేర్లపై సిట్యువేషనల్ అవేర్‌నెస్ పెట్టిన పెట్టుబడులు బెడిసికొట్టడంతో ఈ సంస్థ తీవ్ర సంక్షోభంలో పడింది.

## కొబ్బరి రైతులకు అండగా ప్రభుత్వం




- ప్రతి మొక్కకు రూ.1,000 సాయం
- కాలువల పూడికతీతతో సమస్యకు పరిష్కారం
- కొబ్బరి తోటల్లో అంతర పంటలు
- శాసనసభలో మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి







### వాట్సప్‌లో గంజాయి ఆర్డర్లు తీసుకుని సప్లై చేస్తున్న ముఠాను తెలంగాణ ఈగల్ పోలీసులు పట్టుకున్నారు.

హైదరాబాద్: వాట్సప్‌లో గంజాయి ఆర్డర్లు తీసుకుని సప్లై చేస్తున్న ముఠాను తెలంగాణ ఈగల్ పోలీసులు పట్టుకున్నారు. ఒడిశాలో ఐదుగురు డ్రగ్ కింగ్‌పిన్‌లను అరెస్ట్ చేశారు. పోలీసులు ఏకకాలంలో 188 ప్రాంతాల్లో సోదాలు చేశారు. పట్టుబడిన గంజాయి వినియోగదారుల్లో ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. గంజాయి ఆర్డర్ పెట్టిన వారిలో 100 మందికి డ్రగ్ టెస్టులు చేయగా, 80 మందికి పాజిటివ్‌గా తేలింది. 36 గంటల నాన్‌స్టాప్ ఆపరేషన్‌తో భారీ డ్రగ్ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. గంజాయి వినియోగదారులు ఫోన్‌పేలో చెల్లింపులు చేసినట్లు విచారణలో తేలింది. నిందితులు గూగుల్‌మ్యాప్ లోకేషన్ ద్వారా డెడ్‌డ్రాప్ పద్ధతితో డ్రగ్స్ సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ఓ బాలుడు ఉండడంతో నోటీసులు ఇచ్చారు.




## బీసీలకు రాజకీయ అధికారం చారిత్రాత్మకం

- స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు
- బీసీలు కూటమి ప్రభుత్వానికి వెన్నెముక
- జెండా మోసిన కార్యకర్తలకే అధికార బాధ్యతలు
- హర్షం వ్యక్తం చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత

## ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లు తొలగించింది:

హైదరాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పేరుతో ఎన్నికల సంఘం తెలంగాణలో నిర్దాక్షిణ్యంగా ఓట్లు తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. సర్ ముసాయిదా జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నేపథ్యంలో గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడారు.

"హైదరాబాద్‌లో బీఎల్‌వోలు ఎవరి ఇంటికీ వెళ్లలేదు.

పేజి 2లో ▶



## శంషాబాద్-భోగాపురం విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. శంషాబాద్ నుంచి భోగాపురం వెళ్లే విమానానికి బెదిరింపు రావడంతో సీఐఎస్ఎఫ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఎయిర్‌పోర్టులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మరోవైపు బాంబు బెదిరింపు మెయిల్‌పై నిఘా వర్గాలు ఆరా తీస్తున్నాయి.




### స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు

# బీసీ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



### శాసనసభలో చారిత్రాత్మక ప్రకటన చేసిన ముఖ్యమంత్రి

- గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు
- పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం కోటా అమలు
- రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాలకూ జెడ్పీల ఏర్పాటు
- మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికలు
- బీసీ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- చట్టబద్ధంగా రిజర్వేషన్ల పెంపు నిర్ణయం తీసుకున్నాం
- గత ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేసింది



**అమరావతి, ఆగస్టు 18 :**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి, బీసీ సాధికారతకు పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం మేర రిజర్వేషన్లను బీసీలకు కల్పించనున్నట్లు అసెంబ్లీలో వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గతంలో 34 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రతిపాదనను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరారు.

**ప్రత్యక్ష ఎన్నికలు, 28 జెడ్పీల ఏర్పాటు**
సుస్థిర పాలన అందించేందుకు పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 16వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు సద్వినియోగం కావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక బీసీలే**
రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను, గ్రామీణ వికాసాన్ని, చేతివృత్తులను నిలబెట్టింది బీసీ సమాజమేనని కొనియాడారు. వారి నైపుణ్యానికి సాంకేతికతను జోడించి ప్రపంచ స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. విద్య, ఉపాధి, వ్యాపారం, రాజకీయ ప్రాతినిధ్యం ద్వారా అన్ని రంగాల్లో వెనుకబడిన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. సమాజంలో చివరి వ్యక్తిని అభివృద్ధి పథంలోకి తేవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

పేజి 2లో ▶

## వందేమాతరం.. అప్పుడు బ్రిటీషర్లు..

### ఇప్పుడు కాంగ్రెస్ భయపడుతోంది: బండి సంజయ్



- వందేమాతరం ఆలపించకుండా అడ్డుకోవడం దురదృష్టకరం
- వందేమాతరాన్ని చూసి బ్రిటీషర్లు భయపడ్డారు
- ఇప్పుడు కాంగ్రెస్ భయపడుతోంది: బండి సంజయ్
- కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయి
- రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలి

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ఖర్గే తీరుపై ప్రతి భారతీయుడు ఆశ్చర్యానికి లోనవుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో వందేమాతరం ఆలపించకుండా అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. వందేమాతరం ఆలపించడాన్ని చూసి ఒకప్పుడు బ్రిటీష్ వాళ్లు భయపడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని ఎద్దేవా చేశారు. బ్రిటీష్ వాళ్లకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య తేడా కనిపించడం లేదన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, ఎంఐఎం మాత్రమే వందేమాతరాన్ని వ్యతిరేకిస్తున్నాయని.. ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

# సంపాదకీయం

## ఏఐతో ముప్పు మన జ్ఞానానికి కాదు..!

మనిషికి ఒక గొప్ప చెత్త లక్షణం ఉంది. తను ఒకటి సృష్టిస్తాడు. దానికే భయపడతాడు. దాన్ని నిర్మూలించాలనుకుంటాడు. దానికే బానిసవుతాడు. మనిషిది విజయాల చరిత్ర కాదు. భయాల చరిత్ర. నిప్పును, యంత్రాన్ని, కరెంటును, టెలిఫోన్‌ను, కంప్యూటర్‌ను, మొబైల్ ఫోన్‌ను, రోబోను చూసి భయపడ్డాడు. ఇప్పుడు ఏఐని చూసి భయపడుతున్నాడు.

ప్రతి కొత్త ఆవిష్కరణ మనిషిని అనివార్యంగా అభద్రతలోకే నెట్టింది. ఇది వచ్చాక నేను ఏమవుతాను? అని ప్రతిసారీ మనిషి భయం. కానీ విచిత్రమేమిటంటే కొన్ని వేల సంవత్సరాలుగా ఆ ప్రశ్న పదే పదే అడుగుతూనే మనిషి ఇంకా అదే వలయంలో చిక్కుకున్నాడు. మారింది అతని పని, పనిముట్టు, వేగం, జీవన విధానం. కానీ మనిషి ఏ దశలోనూ ధ్వంసం కాలేదు. ముద్రణ యంత్రం, రైలు, విద్యుత్తు, ఫోటోగ్రఫీ, సినిమా, ఏటీఎం, ఇంటర్నెట్, గూగుల్, స్మార్ట్ ఫోన్, ఏఐ వరకూ ప్రతి దశలో అదే భయం.

ఏఐ గురించిన చాలా భయాలు మనకు వినపడుతున్నాయి. అయితే, అనవసరంగా తీవ్రంగా భయపడుతున్నారు. నిజంగా భయపడాల్సిన కోణం అది తాగుతున్న నీరు గురించి. ఏఐ నీటి వాడకం పర్యావరణానికి చేయబోతున్న ముప్పు గురించి. అది సర్వర్లను చల్లబరచడానికి తాగుతున్న నీళ్ల క్వాంటిటీ గురించి భయపడాలి. కొన్ని లక్షల టీఎంసీల నీరు ఏఐ తాగేస్తోందన్నది చాలామందికి తెలియని నిజం. ఆ నీళు లేకుంటే ఏఐ సమాధానాలు చెప్పలేదన్నదీ నిజం. అయితే ఆ నీళ్ల వినియోగం వల్ల వచ్చే ముప్పు ఎంత, దానికి పరిష్కారం ఏమిటి?

నిజానికి ఏఐ నీటిని తాగడం సమస్యేనా? మనిషి తాగే నీటినే ఏఐకి ఇవ్వాల్సి వచ్చే విధంగా దాన్ని నిర్మిస్తే అది సమస్య కాదా? సముద్రంలోని ఉప్పు నీటిని ఈ చల్ల బరచడానికి వాడడం సాధ్యమా అనే విషయాల గురించి ఆలోచించాలి. తాగు నీరు కాకుండా, భూజలం కాకుండా ఏ నీటిని సర్వర్ల కోసం వాడాలి అనేది తెలుసుకోవల్సిందీ తేల్చాల్సిందీ మనిషే. సాంకేతికతకు దాహం ఉండదు. దాన్ని ఎక్కడ నిర్మించాలి, ఏ నీటితో చల్లబరచాలి, మనిషి అవసరానికి ఎంత ప్రాధాన్యం ఇవ్వాలి అనేది నిర్ణయించేది మనిషే. అంటే ఏఐ నుంచి వచ్చే ముప్పు కూడా చివరికి ఏఐ తెలివిలో కాదు, మనిషి తీసుకునే తెలివి తక్కువ నిర్ణయాల్లో ఉందనమాట!

ఇక ఏఐ గురించిన మనిషి ఇంకో భయం దాని జ్ఞానం. అయితే భయాన్ని జయించడం అంటే దాన్ని నాశనం చేయడం కాదు, అర్థం చేసుకోవడం. నిప్పు మనిషి మొదటి భయం, మొదటి స్నేహితుడు కూడా. మొదట దాన్నుంచి పారిపోయాడు. తర్వాత అర్థం చేసుకున్నాడు. చివరకు అదే నిప్పుతో ఆహారం వండుకున్నాడు, చలిని తరిమాడు, చీకటిని జయించాడు. చక్రం మనిషి కాళ్లకు సవాలుగా వచ్చింది. కానీ కాళ్లను నిరుపయోగం చేయలేదు. చేరలేని దూరాలకు తీసుకెళ్లింది. యంత్రానికి వేగం ఉండొచ్చు, గమ్యం మాత్రం మనిషిదే. పారిశ్రామిక విప్లవంతో యంత్రాలు వచ్చాక ఉద్యోగాలు పోతాయని కార్మికులు భయపడ్డారు. ాబసనఔవం యంత్రాలను ధ్వంసం చేశారు. వారి భయం యంత్రాల మీద మాత్రమే కాదు. జీవనోపాధి కోల్పోతామన్న ఆందోళన మీద.

ఇప్పుడు ఏఐ విషయంలోనూ అదే ప్రశ్న-- మా ఉద్యోగాలేమవుతాయి అని. చరిత్ర చెప్పేది మాత్రం స్పష్టం. కొన్ని పనులు పోతాయి, కొత్త పనులు పుడతాయి. ప్రొక్లెయిన్ వందమంది పని ఒక్క యంత్రంతో చేసింది. కానీ అదే యాంత్రీకరణ రోడ్లు, కాలువలు, ఆనకట్టలు, భారీ నిర్మాణాలను వేగవంతం చేసింది. యంత్రం మనిషిని అవమానించలేదు. అతని కఠిన శ్రమను తగ్గించింది. రాత వచ్చినప్పుడు జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని భయపడ్డారు. ఇప్పుడు గూగుల్, స్మార్ట్ ఫోన్, ఏఐ గురించి కూడా అదే భయం. వ్యంగ్యం ఏమిటంటే రాత జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తుందని చెప్పిన మాట కూడా మనకు రాత ద్వారానే తెలిసింది. టెలిఫోన్ సంబంధాలను చంపుతుందని అనుకున్నాం. కానీ అది దూరాన్ని చంపింది. కంప్యూటర్ ఉద్యోగాలను మింగేస్తుందని భయపడ్డాం. కొన్ని ఉద్యోగాలు తగ్గాయి, కానీ సాఫ్ట్‌వేర్, డేటా, డిజిటల్ వ్యాపారాల వంటి కొత్త ప్రపంచాలు పుట్టాయి. ప్రతి కొత్త సాంకేతికత ముందూ మనిషి మొదట భయపడ్డాడు. తర్వాత దాన్ని అర్థం చేసుకున్నాడు. చివరకు తన సాధనంగా మార్చుకున్నాడు. ఏఐ కూడా ఆ చరిత్రలో మరో అధ్యాయం మాత్రమే.

ఏఐ ఇప్పుడు మన ముందున్న కొత్త భయం. ఇది పాత వస్తువుల కంటే కొంచెం భిన్నంగా కనిపిస్తోంది. ఎందుకంటే పాత యంత్రాలు ప్రధానంగా మనిషి శరీరానికి పోటీ. ఏఐ మాత్రం మనిషి మెదడుకు పోటీ. ఇది మనిషికి కొత్త అనుభవం. అందుకే ఎక్కువ భయం. ఏఐ రచన చేస్తోంది. బొమ్మ గీస్తోంది. సంగీతం స్వరపరుస్తోంది. కోడ్ రాస్తోంది. భాషలు అనువదిస్తోంది. రోగ నిర్ధారణలో సహాయపడుతోంది. డేటాను విశ్లేషిస్తోంది. మనిషితో సంభాషిస్తోంది. అందుకే ఈసారి ప్రశ్న మరింత భయపెట్టేదిగా ఉంది. యంత్రం ఆలోచించగలిగితే మనిషి ఎందుకు? అనేది తాజా ప్రశ్న. అయితే తెలివి ఒక్కటే మనిషిని మనిషిగా చేయలేదు. ఏఐ సమాధానం తెలుసుకుంటుంది. మనిషికి ప్రశ్న తడుతుంది.

ఒక ఏఐ లక్షల పుస్తకాల్లోని సమాచారాన్ని ప్రాసెస్ చేయగలదు. కానీ నేను ఎవరు అని మొదట అడిగింది యంత్రం కాదు, మనిషి. నక్షత్రాలను లెక్కపెట్టే కంప్యూటర్ ఉండొచ్చు. కానీ రాత్రి ఆకాశాన్ని చూసి అక్కడ ఇంకెవరైనా ఉన్నారా? అని ఆశ్చర్యపోయింది మనిషి. ఏఐ చెత్తదో డొక్కుదో ప్రేమ కవిత రాయగలదు. కానీ ప్రేమించిన మనిషి కోసం రాత్రంతా నిద్రపోకుండా ఎదురుచూడదు. విరహగీతం తయారు చేయగలదు. విరహాన్ని అనుభవించదు. సమాచారం అనుభవం కాదు. లెక్కించడం జీవించడం కాదు. సమాధానం చెప్పడం జ్ఞానం కాదు. మరి ఈ కోణంలో ఏఐ ప్రమాదం కాదా? అంటే కాదనలేం. ఏఐతో ఉద్యోగాలు మారవచ్చు. కొన్ని ఉద్యోగాలు తగ్గవచ్చు. నకిలీ సమాచారం, మోసాలు, పర్యవేక్షణ, అధికార కేంద్రీకరణ, సృజనాత్మక హక్కులు వంటి తీవ్రమైన సమస్యలు రావచ్చు. అందువల్ల ఏఐ గురించి ప్రశ్నించాలి. చట్టాలు కావాలి. నైతిక పరిమితులు కావాలి. నియంత్రణ కావాలి. కానీ భయం వల్ల దాన్ని తిరస్కరించడం పరిష్కారం కాదు.

ఒకప్పుడు యంత్రాలను పగలగొట్టడం వల్ల పారిశ్రామిక విప్లవం ఆగలేదు. ఏఐని తిడితే ఏఐ ఆగదు. దాన్ని అర్థం చేసుకోవాలి. దాని మీద అధికారం ఎవరిదో ప్రశ్నించాలి. దాని ప్రయోజనాలు కొద్దిమంది కంపెనీలకే కాక సమాజానికి ఎలా అందాలో నిర్ణయించాలి. మనిషి పని పోకుండా మాత్రమే కాదు, మనిషి గౌరవం పోకుండా చూసుకోవాలి. ఎందుకంటే యంత్రానికి ఒక పరిమితి ఉంది. ప్రొక్లెయిన్ కొండను తవ్వగలదు. కానీ ఆ కొండను తవ్వాలా వద్దా అని నిర్ణయించాల్సింది మనిషే. కంప్యూటర్ కోట్ల లెక్కలు చేయగలదు. కానీ ఏ లెక్క న్యాయమైనదో నిర్ణయించాల్సింది మనిషే. రోబో తుపాకీ పేల్చగలదు. కానీ ఎవరి మీద తుపాకీ ఎత్తకూడదో చెప్పాల్సింది మనిషే. ఏఐ ఒక తీర్పుకు అవసరమైన సమాచారాన్ని విశ్లేషించగలదు. కానీ న్యాయం అంటే ఏమిటి? అనే ప్రశ్నకు సమాజం సమాధానం చెప్పాలి. ఇక్కడే మనిషి ఆధిక్యం ఉంది. అది ఐక్యూలో కాదు. వేగంలో కాదు. జ్ఞాపకశక్తిలో కాదు. లెక్కల్లో కాదు. విలువలను సృష్టించగలగడంలో ఉంది.

అందుకే ఏఐ యుగంలో మనిషి అడగాల్సిన ప్రశ్న 'ఏఐ మనిషిని మించిపోతుందా?' అని కాదు. ఏఐని ఉపయోగించి మనల్ని మనం ఎంత మెరుగుపరుచుకుంటాం? అన్నది. ఎందుకంటే నిప్పు గొప్పది కాదు. దాన్ని అదుపులోకి తెచ్చిన మనిషి గొప్పవాడు. చక్రం గొప్పది కాదు. దానికి గమ్యం ఇచ్చిన మనిషి గొప్పవాడు. యంత్రం గొప్పది కాదు. దానికి పని చెప్పిన మనిషి గొప్పవాడు. కంప్యూటర్ గొప్పది కాదు. దానికి భాష నేర్పిన మనిషి గొప్పవాడు. ఏఐ శ్రీశ్రీని తయారు చేయలేదు, డావిన్సీని పుట్టించలేదు. మనిషి కంటే తెలివైన యంత్రం ఉంటుంది, మనిషి కంటే గొప్ప యంత్రం ఉండదు. తన తెలివిలోంచి తనకే పోటీ అయ్యే మరో తెలివిని సృష్టించగలిగిన మనిషే గొప్పవాడు.

బహుశా మానవ నాగరికత మొత్తాన్ని ఒక్క వాక్యంలో చెప్పాలంటే 'మనిషి ప్రతి కొత్త శక్తిని చూసి మొదట భయపడ్డాడు.

## ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా ఓట్లు తొలగించింది:

మొదటిపేజీ తరువాయి

పేదలు, వలస కూలీల ఓట్లనే ఎక్కువగా తొలగించారు. 2002 నాటి ఓటర్ల జాబితా ఎంతమందికి అందుబాటులో ఉంది?కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీలాగే ఎన్నికల సంఘాన్ని కూడా తన జేబు సంస్థగా మార్చుకుంది. 2002 నాటి ఓటర్ల జాబితాతో ముడిపెట్టకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించాలి. రాష్ట్రంలో అకారణంగా 73 లక్షల ఓట్లను ఎన్నికల సంఘం తొలగించింది. మొత్తంగా 92 లక్షల ఓట్లను ప్రశ్నార్థకం చేసింది. డీలిమిటేషన్, పోలింగ్ కేంద్రాల మార్పు వల్ల 2002 నాటి వివరాలు సరిగా లేవు. లక్షల మంది ఓట్లు తొలగించి ప్రజాస్వామ్య దేశమంటే ఎలా?" అని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.

## బహుజనుల నుంచి పుట్టుకొచ్చిన వీరుడు సర్వాయి పాపన్న: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బహుజనుల నుంచి పుట్టుకొచ్చిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ వద్ద ఆయన విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ మాట్లాడారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే సర్వాయి పాపన్న విగ్రహానికీ లభించాలని.. అది నిత్యం స్ఫూర్తిని నింపేలా ఉండాలన్నారు.

"సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని గీత కార్మికులు తాపత్రయపడ్డారు. ట్యాంక్‌బండ్‌పై స్థలాన్ని నేనే సూచించాను. ఇక్కడ టూరిజం కార్యాలయం ఉండేది. విగ్రహం కోసం ఖాళీ చేయించా. ట్యాంక్‌బండ్‌కు పర్యాటకులు ఎవరొచ్చినా పాపన్న విగ్రహం కనిపించేలా స్థలం ఎంపిక చేశాం. సర్వాయి పాపన్న గాథను బ్రిటీష్ లైబ్రరీలో పెట్టారు. ఆయన పోరాటం అద్భుతం.

ప్రజాపాలనలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ఉన్నాయి. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం మాది. 2029లోనూ మేమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. నేత, గీత కార్మికులకు పింఛను ఇవ్వాలని ఆదేశించాం. ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోంది. అక్రమ సంపాదనతో సోషల్ మీడియాలో ఆరోపణలు చేస్తోంది"అని రేవంత్ అన్నారు.

## పోలీసుల క్రూరత్వాన్ని ప్రశంసించాలా?: రాహుల్ గాంధీ

దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల నిరసనల సమయంలో ఏ ఒక్కరికీ హాని జరగలేదని, వాస్తవానికి దిల్లీ పోలీసులను ప్రశంసించాలంటూ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలను



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఖండించారు. దేశ విద్యార్థులతో అవాస్తవాలు చెప్పొద్దని.. వారికి కళ్లు, జ్ఞాపకశక్తి ఉన్నాయంటూ 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు.

"దిల్లీ పోలీసులను ప్రశంసించాలని మోదీ ప్రభుత్వంలోని ఒక మంత్రి అంటున్నారు. పార్లమెంటు సమీపంలో శాంతియుతంగా ఉన్న విద్యార్థులపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరిపారు. మేకులతో కూడిన లాఠీలతో కొట్టారు. ఈ క్రూరత్వాన్ని ప్రశంసించాలా? గాయపడిన విద్యార్థులను నేను స్వయంగా కలిశాను. ఏం జరిగిందో దేశమంతా చూసింది. ఇటీవల పార్లమెంటు సమావేశాల సమయంలో కేంద్రమంత్రి అమిత్ షా కనిపించలేదు. ప్రధాని ఇప్పటివరకూ విద్యార్థులకు క్షమాపణ చెప్పలేదు. వారు తమ తప్పులను అంగీకరించరు. దేశ యువతకు అబద్ధాలు చెప్పకండి. వారికి కళ్లతోపాటు జ్ఞాపకశక్తి కూడా ఉంది" అని రాహుల్ విమర్శించారు.

**రిజిజు ఏమన్నారంటే?**

"జంతర్‌మంతర్ వద్ద నిరసనల సమయంలో ఎవరికీ ఏమీ కాలేదు. ఈ ప్రదర్శనలో వేలాది మంది పాల్గొన్నారు. విద్యార్థుల ముసుగులో ఎంతో మంది నేరగాళ్లు చొరబడ్డారు. ఆప్, సమాజ్‌వాదీ పార్టీలకు చెందిన వారు, ఇతరులు కూడా వచ్చి.. హింసను ప్రేరేపించారు. అయినప్పటికీ, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కాంగ్రెస్ హయాంలో జరిగిన ఇలాంటి ఉద్యమాల్లో అనేక మంది మరణించారు. కానీ, దిల్లీలో ఇంతటి భారీ నిరసనల సమయంలోనూ పోలీసులు ఒక్క లాఠీని కూడా ఉపయోగించలేదు. పార్లమెంటు వైపు దూసుకెళ్లినప్పుడు మాత్రమే అడ్డుకున్నారు. ఈ విషయంలో దిల్లీ పోలీసులను ప్రశంసించాలి" అని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలపై రాహుల్ పైవిధంగా స్పందించారు.

## 'సర్' ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావుండొద్దు: కలెక్టర్

విజయనగరం రూరల్: ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా డెంకాడ మండల తహసీల్దార్ కార్యాలయం, పెదతాడివాడ సచివాలయాన్ని కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం పరిధిలోని నాలుగు పోలింగ్ స్టేషన్ల పరిధిలో జారీ చేసిన నోటీసులకు సంబంధించి నిర్వహిస్తున్న హియరింగ్



ప్రక్రియను పరిశీలించారు. హియరింగ్‌కు హాజరైన వ్యక్తులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి అభ్యంతరాలు, వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిశీలించారు. నిబంధనల మేరకు హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించిన అనంతరం త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సర్ ప్రక్రియలో ఎటువంటి లోపాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

## మన స్టాక్‌మార్కెట్‌ను కొల్లగొట్టిన జేన్‌స్ట్రీట్‌కు ఊహించని షాక్

మొదటిపేజీ తరువాయి

దీంతో ఈ హెడ్జ్ ఫండ్‌లో పెట్టుబడులు కలిగిన జేన్‌స్ట్రీట్‌కూ భారీగా నష్టం వాటిల్లింది.

ఏం జరిగింది?

సిట్యువేషనల్ అవేర్‌నెస్ సంస్థ జూన్ నెలలో శాన్‌డిస్క్‌లో 5.7 బిలియన్ డాలర్లు, మైక్రాన్ టెక్నాలజీలో 5.6 బిలియన్ డాలర్లు చొప్పున పెట్టుబడులు పెట్టింది. జులైలో శాన్‌డిస్క్ షేర్లు 47 శాతం, మైక్రాన్ షేర్లు 29 శాతం మేర కుప్పకూలాయి. దీంతో కేవలం ఒక్క నెలలోనే పోర్ట్‌ఫోలియో విలువ దాదాపు 67 శాతం ఆవిరైంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో దాదాపు 10 శాతం వాటా కలిగిన బ్లూమ్ ఎనర్జీ షేర్లు కూడా అదే నెలలో 31 శాతం పడిపోయాయి. టీఎస్ఎంసీ, నెబియస్ షేర్లలో పెట్టిన పెట్టుబడులు కూడా నష్టాలను మిగిల్చాయి. ఫలితంగా 45 బిలియన్లుగా ఉన్న ఫండ్ విలువ దాదాపు 10 బిలియన్ డాలర్లకు పడిపోయింది. ఈ పతనం కారణంగా వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ సంస్థ జేన్ స్ట్రీట్ దాదాపు 15 బిలియన్ డాలర్లు నష్టపోయినట్లు తెలిసింది. అంటే భారత కరెన్సీ ప్రకారం సుమారు రూ.1.25 లక్షల కోట్లకు పైమాటే.

**ఇదీ జేన్ స్ట్రీట్ కథ**

మన స్టాక్‌మార్కెట్‌లో చట్టవ్యతిరేక విధానాల ద్వారా, అక్రమంగా రూ.వేల కోట్లు ఆర్జించినట్లు తేలడంతో గతేడాది జులైలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిషేధం విధించింది. స్టాక్‌మార్కెట్లో ఇండెక్స్ (ఆయా రంగాల సూచీ) ధరలను ప్రభావితం చేసి, మదుపరుల సొమ్మును ఈ సంస్థ కొల్లగొట్టింది. దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు సెబీ నిర్ధారించింది. కొన్నింట్లో వచ్చిన నష్టాలను మినహాయిస్తే నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించింది. దీంతో రూ.4,843 కోట్లు జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. ఈ పరిణామం జరిగిన ఏడాది తర్వాత జేన్‌స్ట్రీట్‌కు తన పెట్టుబడుల రూపంలో భారీ మొత్తంలో నష్టం వాటిల్లడం కొసమెరుపు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి

**గ్రామస్థాయి నుంచి ఉన్నత నాయకత్వం**

గతంలో ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించగా, అనంతరం తమ హయాంలో వాటిని మరింత పెంచినట్లు వివరించారు. దీనివల్ల ఎర్రన్నాయుడు, కేఈ కృష్ణమూర్తి, యనమల, దేవేందర్ గౌడ్, అయ్యన్న పాత్రుడు వంటి నాయకులు ఎదిగారని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ద్వారా క్షేత్రస్థాయి కార్యకర్తలు చట్టసభలకు ఎదిగేలా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. పంచాయతీల నుంచి కేంద్ర స్థాయి వరకు బీసీలకు ప్రాధాన్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**గత ప్రభుత్వ విధానాలపై విమర్శలు**

గత పాలకులు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి తీవ్ర ద్రోహం చేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీ ప్రతినిధులు రాజకీయ అవకాశాలను కోల్పోయారని తెలిపారు. బీసీ నేతలను వేధించడమే కాకుండా, వారి అభ్యున్నతిని అడ్డుకున్నారని ఆరోపించారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజల ముందు దోషులుగా మిగిలిపోతారు**

రిజర్వేషన్ల పెంపు విషయంలో కొందరు న్యాయస్థానాలను ఆశ్రయించి అడ్డంకులు సృష్టించే ప్రమాదం ఉందని సీఎం హెచ్చరించారు. ప్రజా సంక్షేమానికి ఆటంకం కలిగించే వారు ప్రజల ముందు దోషులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. రాజ్యాంగ పరిధిలో, చట్టబద్ధంగా సామాజిక న్యాయాన్ని అమలు చేయడమే తమ ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. బీసీల సంక్షేమం, రాజకీయ సాధికారత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు.

**ప్రజాప్రతినిధుల కృతజ్ఞతలు**


ముఖ్యమంత్రి ప్రకటన పట్ల అసెంబ్లీలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు మంత్రులు, శాసనసభ్యులు ముఖ్యమంత్రికి అసెంబ్లీ సమావేశ మందిరంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా విశేష ప్రాధాన్యం లభిస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## కొబ్బరి రైతులకు అండగా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 18 :**

కోనసీమ కొబ్బరి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. దెబ్బతిన్న ప్రతి చెట్టు స్థానంలో కొత్త మొక్క నాటేందుకు రూ.1,000 ఆర్థిక సాయం అందిస్తామని శాసనసభలో ప్రకటించారు.



**డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యం**

గతంలో కాలువల పూడికతీత చేపట్టకపోవడంతో బ్యాక్ వాటర్ వల్ల నేలలో లవణీయత పెరిగి కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయని తెలిపారు. శంకరగుప్తం కాలువ పనులను ప్రారంభించామని, డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

**అంతర పంటల ప్రోత్సాహం**

కొత్త తోటల విస్తరణకు హెక్టారుకు రూ.56 వేల సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. రైతుల ఆదాయం పెంచేందుకు కొబ్బరి తోటల్లో కోకో, అరటి వంటి అంతర పంటలను ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు.

## బీసీలకు రాజకీయ అధికారం చారిత్రాత్మకం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగస్టు 18 :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. బీసీలు పార్టీకి వెన్నెముక అని కొనియాడారు.

రాజకీయ సాధికారతకు పెద్దపీట

పార్టీ కోసం పనిచేసిన సామాన్య బీసీ కార్యకర్తలను స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లను 34 శాతానికి పెంచే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాల స్ఫూర్తితో బీసీలను నాయకత్వ స్థానాల్లో నిలబెడుతున్నామని వివరించారు.

మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు

నిర్ణయాలు తీసుకునే స్థాయికి బీసీలను తీసుకురావడమే నిజమైన సాధికారత అని హోంమంత్రి పేర్కొన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తో పాటు సహచర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్.

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని కంఠమేశ్వర గుట్టపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం నాయకులు, కుల పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జాతీయ నాయకులు, మాజీ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గడ్డపై సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. అణగారిన వర్గాల ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, ధైర్యం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.కల్వకుర్తి తాలూకా గౌడ సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చుక్క



అల్లాజి గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవడం గౌడ సమాజానికి గర్వకారణమన్నారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గౌడ సమాజం ఐక్యంగా ఉండి విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు కంఠమేశ్వర గుట్టపై ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువత విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గౌడ సమాజ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, మోక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివలింగం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు పూసల సత్యం, గౌడ సంఘం మండల నాయకులు ఎంగాలి ప్రసాద్, సురేష్ నాయక్, డి. మహేష్, గంగ రవి గౌడ్, గజ్జ వెంకటయ్య గౌడ్, పాపన్న యూత్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్, నరేష్, నిరంజన్, నరసింహ, బాలకృష్ణ, అల్లాజి, సతీష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు, గౌడ సంఘం కుల పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక ఐక్యత, ఆత్మగౌరవం, సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు

# పంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి...

- **సీఐటీయు మండల కన్వీనర్ బైరం దయానంద్..**

**దామరచర్ల మండలం.ఆగష్టు 18.(జనసముద్రం న్యూస్):**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ సభ్యులతో కలిసి సిఐటియు మండల కన్వీనర్ బైరం దయానంద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి 11 రకాల డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడివోకి అందచేశారు,అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12,991 గ్రామ పంచాయతీలలో సుమారుగా 53,000 మంది గ్రామ పంచాయతీ ఉద్యోగులుగా మరియు కార్మికులుగా పని చేస్తున్నారని గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అంటు వ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను



కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలను అందిస్తున్నారని అటువంటి పారిశుద్ధ్య కార్మికులు ఏళ్ల తరబడి పని చేస్తుంటే వారికి కనీస వేతనాలు ఇవ్వటం లేదని పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద భీమా లాంటివి అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అమలు కావటంలేదన్నారు,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వొస్తే పంచాయతీ కార్మికులందరికీ శాశ్వత ఉద్యోగులుగా నియమించి కనీస వేతనాలు అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినప్పటికీ అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా పంచాయితీ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు,పంచాయతీ కార్మికులను అక్రమంగా తొలగిస్తున్న సర్పంచ్ ల పైన చర్యలు తీసుకొని ఆన్ లైన్ నమోదు కాని కార్మికుల పేర్లను కూడా నమోదు చేసి వారి కనీస వేతనం 26,000 గా ఇచ్చి కరోవర్ బిల్ కలెక్టర్ కి స్పెషల్ స్టేటస్ కల్పించి అనారోగ్య సమస్యలతో మరణించిన పంచాయతీ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని అలాగే మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు పరచాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు,ఉపాధ్యక్షులు నాగ మల్లయ్య,యూనియన్ కార్యదర్శి జహీర్,సహాయ కార్యదర్శి సైదులు మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ది సామాజిక సమానత్వ పోరాటం:గౌడ సంఘ నాయకులు

- **సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఎల్కతుర్తిలో ఘనంగా**
- **హైదరాబాద్‌లో విగ్రహావిష్కరణకు తరలిన గీతా కార్మికులు**

**ఎల్కతుర్తి, ఆగస్టు 18 (జనసముద్రం)**

బహుజన వీరుడు, గోల్కొండ కోటను ఏలిన మహారాజు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్‌లో గౌడ సంఘ నాయకులు, గీతా కార్మికులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం సర్దార్ సర్వాయి



పాపన్న గౌడ్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి బహుజనుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు గౌడ సంఘ నాయకులు, గీతా కార్మికులు ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కల్లు గీత కార్మిక సంఘం గౌరవ సలహాదారు గొడిశాల యాదగిరి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు గొడిశాల



కుమారస్వామి, ఉపాధ్యక్షుడు గొడిశాల రాజేష్, కార్యదర్శి శ్రీపతి సదానందం, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తిని శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ జనగాని ప్రవీణ్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య, శ్రీపతి బిక్షపతి గౌడ్, బక్క సమ్మయ్య, కుమారస్వామి (కేకే), కొత్తకొండ శ్రీకాంత్, బావుపేట గ్రామ సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, గొడిశాల సుమన్ గౌడ్, బుర్ర వీరస్వామి, జనగాని సురేష్ గౌడ్, కుర్ర సాంబమూర్తి గౌడ్, గొడిశాల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి గీతా కార్మికులు, గీత కార్మిక సంఘం నాయకులు, డైరెక్టర్లు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తాసిల్దారు ను ఘనంగా సన్మానించిన సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు

**వెల్దండ,ఆగష్టు,19(జనసముద్రం న్యూస్)**

ఉత్తమ తాసిల్దారుగా అవార్డు పొందిన కార్తీక్ కుమారు ను మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చులకూర శ్రీనివాసులు ఆధ్వర్యంలో తాసిల్దారును పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తూ, ఉత్తమ



అధికారిగా గుర్తింపు పొందడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సేవా నిరతిని కొనసాగించాలని ఆకాంక్షించారు,?అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా కృషి చేస్తానని,ఈ గుర్తింపు తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,ఉప సర్పంచ్ కొండల్, వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య, సామ కుమారస్వామి, గొర్రె జంగయ్య, కేశమోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# 1962 సంచార పశువైద్యశాల అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారి

**కందుకూరు న్యూస్(ఆగస్ట్ 18) జనసముద్రం**

మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంచార పశు వైద్యశాల అంబులెన్స్ (1962)ను అంబులెన్స్ నిర్వహణాధికారి శ్రీ హరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, మందులు, రికార్డులు, సిబ్బంది పనితీరును ఆయన పరిశీలించారు.

అత్యవసర పరిస్థితుల్లో పశువులు ఆసుపత్రికి తరలించలేని స్థితిలో ఉన్నప్పుడు రైతులు 1962కు ఫోన్ చేస్తే అంబులెన్స్ సిబ్బంది స్పందించి అందించే వైద్య సేవల విధానాన్ని శ్రీ హరి స్వయంగా పరిశీలించారు. పశువులకు వైద్యం




అవసరమైన సమయంలో సిబ్బంది తక్షణమే స్పందించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

రైతులకు అత్యవసర పశు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో అంబులెన్స్ సిబ్బంది సాయికిరణ్, యాదయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

# కీసర ప్రధాన చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి...

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డి :**

మేడ్చల్ జిల్లా కీసర గ్రామంలో పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

జయంతి కీసర ప్రధాన చౌరస్తా అమరవీరుల స్థూపం వద్ద నిర్వహించారు.

కీసర గౌడ సంఘం సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ దయానంద్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్ శంకర్ గౌడ్,మాజీ కోప్షన్ మెంబర్ చిన్న రమేష్ గౌడ్, మైసయ్య గౌడ్, సాయిలు గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మురళి గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్ మరియు



గ్రామ గౌడ మిత్రులు పాల్గొనడం జరిగింది.
జై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అంటూ నినాదాలు చేస్తూ గౌడ సంగం నాయకులు జయంతిని నిర్వహించారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- **సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**వెల్దండ,ఆగష్టు,19(జనసముద్రం న్యూస్)**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వెల్దండ మండలంలో గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి




పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన చూపిన ధైర్యం, సమాజం కోసం చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

# సూర్యాపేట ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు గా పాశం రామరాజు యాదవ్ నీ నియామించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 19 సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

ఈసందర్భంగా నియమాక పత్రాన్ని రామరాజుకి అందజేసి అభినందించారు.. అలాగే జిల్లా లో ఐ ఎన్ టి యు సి బలోపేతానికి కృషి చేయాలని కోరారు.. నా నియమకానికి సహకరించిన గౌరవ మంత్రివర్యులు శ్రీ కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారికి ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి గారికి ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ గారికి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ గారికి ధన్యవాదాలు తెలుపిన పాశం రామరాజు యాదవ్..జిల్లా ఐఎన్టియుసి బలోపేతానికి కృషి చేస్తానని కార్మిక సమస్యలపై పోరాటం చేస్తానాని రామరాజు అన్నారు...,. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య గౌడ్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి... పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు మద్దం నాగేందర్ ముదిరాజ్.. ఐ ఎన్ టి యు సి నాయకులు చింతకాయల రాము పార్ బాయిల్డ్ రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య పెట్టి వెండర్ ఫ్రూట్ మార్కెట్ ఉపాధ్యక్షులు గౌని లింగరాజు కోశాధికారి ఎస్.కె ఉస్మాన్ కమిటీ నెంబర్ ఎస్.కె నాగుల్ మీరా రబ్బాని ఉదయ్ గోపి భూతం శీను రత్నం తదితరులు పాల్గొన్నారు



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

- **కందుకూరు మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు**

**కందుకూరు న్యూస్ (ఆగస్ట్ 18)జనసముద్రం**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను కందుకూరు మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం ఆయన సేవలు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని పలువురు నాయకులు స్మరించుకున్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అమరేందర్ గుండ్లపల్లి, మండల నాయకులు సీహెచ్ అంజనేయులు, టి.ఎం.ఆర్.పి.ఎస్. జిల్లా ఉపధ్యక్షులు, కంద పెద్ద నర్సింహ, ఆర్ శ్రీను, ఏ కృష్ణ, కె నర్సింహ, మల్లేష్, బాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బహుజన సమాజం ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు



## సాగునీటి అవసరాలకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి,

**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార దీపక్,**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18, 2026:**
ఎల్ నినో నేపథ్యంలో రైతులు సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలంలో గల గొల్లవాగు మధ్యతరహా ప్రాజెక్టును సందర్శించి నీటి నిల్వ స్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న లోటు వర్షపాతం నేపథ్యంలో రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ప్రాజెక్టులోని నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. భీమారం మండల తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం ప్రతిపాదిత భూమి, మండలంలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న వి.ఓ. భవనం పనులను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ విలువైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థుల చదువు, పరీక్షల సన్నద్ధతపై సమీక్షించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి వంటశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే రీతిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడి వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై సూచనలు చేశారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలు, పంటల సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సదానందం, ఆర్.ఐ. రజిత, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేటలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ

**•సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రముఖ సినీ నటుడు సుమన్.**

**•సామాజిక న్యాయానికి, పౌరుషనికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్- ఎమ్మెల్యే జారే.**



**జనసముద్రన్యూస్.**
అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో బహుజన వీరుడు, విప్లవ యోధుడు, దక్షిణాది రాబిన్ హుడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా, పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు సుమన్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. స్ఫూర్తిదాయక పోరాటం: నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, ప్రజా పాలన సాగించిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఆయన ధైర్యం, ఆత్మగౌరవ పోరాటం నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. గౌడ సోదరులు మరియు బహుజన వర్గాలు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని, పాపన్న గౌడ్ ఆశయాలను పునికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేట ప్రజల ఆప్యాయత, గౌడ సంఘ నాయకుల అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. సినీ నటుడు సుమన్ రాక సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో గౌడ సంఘ నాయకులు, యువత భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. కలకలలాడిన పురవీధులు,శ్రేణులు, అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అశ్వారావుపేట పురవీధులన్నీ 'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిందాబాద్ ' అనే నినాదాలతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో హీరో సుమన్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారేఆదినారాయణ , అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు,తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘ సభ్యులు మరియు విగ్రహ ప్రతిష్ట కమిటీ అధ్యక్షులు లక్ష్మి నర్సు గౌడ్,తెలంగాణ రాష్ట్ర గౌడ్ సంఘం నాయకులు ఏడుకొండలు గౌడ్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం కార్యదర్శి వీరంకి నాగ సుబ్బారావు గౌడ్,ఆరెపల్లి సాంబశివరావు గౌడ్,ఆరెపల్లి చంద్రశేఖర్ గౌడ్,ఆరెపల్లి రాంబాబు గౌడ్,ఆరెపల్లి గోవిందు గౌడ్ , మైనం రామకృష్ణ, తాళం సూరిబాబు , ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మరియు దమ్మపేట గౌడ సంఘం నాయకులు ఈ సభను విజయవంతం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు లక్ష్మినర్సు గౌడు తెలియజేసినారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18, 2026:**
మున్సిపాలిటీలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, డి.ఈ.ఈ., ఎ.ఈ., సంబంధిత కౌన్సిలర్లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు త్రాగునీటి సౌకర్యం మెరుగుపడేలా పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. అమ్మ గార్డెన్ ప్రాంతంలో నిర్మిస్తున్న సి.సి. రోడ్లు, డ్రైన్ల పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని, పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైకుంఠధామం నిర్మాణ పనులను పరిశీలించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించి, పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచి, ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, వాణిజ్య ప్రాంతాలలో నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చెత్త సేకరణ, తరలింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కొంతమంది దుకాణ యజమానుల ట్రేడ్ లైసెన్సుల కాల పరిమితి ముగిసినట్లు గుర్తించి లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియలో నిర్లక్ష్యం చేయరాదని, కాల పరిమితి ముగిసిన లైసెన్సులను నిబంధనల ప్రకారం వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వాణిజ్య సంస్థల ట్రేడ్ లైసెన్సుల స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. డ్రైన్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కూరగాయల మార్కెట్‌ను సందర్శించి మార్కెట్‌లో కల్పిస్తున్న సౌకర్యాలపై వ్యాపారులను వివరాలు తెలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయంలో అదనంగా నిర్మిస్తున్న గదుల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. పెన్షన్ ఫైళ్ల పురోగతిని సమీక్షించి పెన్షన్ దరఖాస్తులు, ఫైళ్లను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ టౌన్ హుజూర్నగర్ ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడిగా మద్దం నాగేందర్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు 18 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో ఆస్తి రిపోర్టర్ అలవాల రవికుమార్**





హుజూర్నగర్ ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షులుగా నా నియమకానికి సహకరించిన గౌరవ మంత్రివర్యులు శ్రీ కెప్టెన్ నలమాద ఉత్తంకుమార్ రెడ్డి గారికి ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి గారికి ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ గారికి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ గారికి ధన్యవాదాలు తెలుపుతూ పట్టణ ఐఎన్టియుసి బలోపేతానికి కృషి చేస్తానని కార్మిక సమస్యలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కూడా కృషి చేస్తానని మద్దం నాగేందరు ముదిరాజ్ అన్నారు ఈ కార్యక్రమాలో నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య గౌడ్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి ఐ ఎన్ టి యు సి నాయకులు చింతకాయల రాము ఫార్మల్ రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య పెట్టి వెండర్ ఫ్రూట్ మార్కెట్ ఉపాధ్యక్షులు గౌని లింగరాజు కోశాధికారి ఎస్.కె ఉస్మాన్ కమిటీ నెంబర్ ఎస్.కె నాగుల్ మీరా రబ్బాని ఉదయ్ గోపి భూతం శీను రత్నం తదితరులు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18, 2026:**
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కష్టపడి పనిచేసి చిన్న చిన్న లక్ష్యాలను సాధిస్తూ పెద్ద లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. మనమంతా ఐక్యంగా ఉన్నంతకాలం అభివృద్ధి వైపు ముందుకు సాగగలుగుతామని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ద్వారా ఆత్మవిశ్వాసం, సమష్టి కృషి ఉంటే మంచి ఫలితాలను సాధించవచ్చనే సందేశం తెలుస్తుందని, పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మహనుభావుల ఆశయాలు, ఆచరణాత్మక పద్ధతులు భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 18, 2026:**
జిల్లాలోని రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో బి సెక్షన్ పర్యవేక్షకులు మధుసూదన్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సంబంధిత మండలాల తహసిల్దార్లు, జిల్లాలోని రైస్ మిల్లుల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలు రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం వసూలు చేసే అంశంపై సమావేశం నిర్వహించారు. రెవెన్యూ రికవరీ యాక్ట్‌లోని నిబంధనలు, బకాయిల వసూళ్లకు అనుసరించవలసిన విధివిధానాలు, మిల్లుల వారీగా పెండింగ్‌లో ఉన్న బకాయిల మొత్తాలపై రికన్సిలియేషన్, కోర్టు కేసులకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మొత్తం 23 రైస్ మిల్లర్లపై రెవెన్యూ రికవరీ యాక్ట్ చేయడం జరిగిందని,ప్రభుత్వానికి రావలసిన బకాయిలను పూర్తి స్థాయిలో గుర్తించి, సంబంధిత రికార్డులను సరి చూసి, నిబంధనల ప్రకారం వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కోర్టు కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు, పెండింగ్ అంశాలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడ్మ కిష్టారెడ్డి సేవలు చీరసర్మణియం



**జనసముద్రం ప్రతినిధి పి. శ్రీనివాస్.**
ఆమంగల్ మున్సిపాలి పట్టణంలోని బస్టాండ్ యందు బి ఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో .. కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎడ్మ కిష్టారెడ్డి 6.ఆరవ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. వారి కుమారుడు.. కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం. విచ్చేసి మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. ఈ ప్రాంతానికి అందించిన సేవలు స్థిరస్మరణీయమని. సత్యం అన్నగారు. గుర్తు చేస్తూ.. అదేవిధంగా. కల్వకుర్తి నియోజకవర్గ మారముల ప్రాంతాల సైతం విద్యుత్తును అందించి కరెంటు పొందారని.. చిత్రపటానికి పూలమాలవేసి. ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల రాములు. మాజీ ఎంపిటిసి చందు నాయక్. బిఆర్ఎస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ నూతన గంటి భాస్కర్. వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్. పురపాలక కౌన్సిలర్ జగన్. నాయకులు. సతీష్ రమేష్.మహేష్. వెంకటేష్. జంగయ్య. రామ్ నాయక్. రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం



**వెల్దండ,ఆగష్టు,19(జనసముద్రం న్యూస్)**
మండల పరిధిలోని గుండాల గ్రామ ఉప సర్పంచ్ కొమ్ము లింగం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూలు జిల్లా ఉప సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, వెల్దండ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు బసనమోని శ్రీనుతో కలిసి వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి వెల్దండ మండల ఉపసర్పంచుల సహకారంతో రూ.20 వేలు ఆర్థికసాయం అందించడం జరిగింది. రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడు బొట్ల కార్తీక్ వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉప సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షులు అల్వాల్,రాచూరు గ్రామ ఉప సర్పంచ్ గణేష్,పెద్దాపురం ఉపసర్పంచ్ ప్రసాధ్, నారాయణపురం ఉపసర్పంచ్ నరేష్, బైరాపూర్ ఉపసర్పంచ్ జంగయ్య. తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలి.

## బి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



డిజిటల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీస్ శాఖ వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు సిసిఎటిఎన్ఎస్ వినియోగం, సైబర్ నేరాల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం,కేసుల దర్యాప్తులో ఎస్ ఓ పి వినియోగంపై ఒక నేడు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణలో భాగంగా కేసుల దర్యాప్తును మరింత వేగవంతంగా, నాణ్యతతో చేపట్టేందుకు అవసరమైన సాంకేతిక విధానాలు, ప్రామాణిక కార్యాచరణ పద్ధతులపై అధికారులకు అవగాహన కల్పించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. సీసీఏ టీఎన్ఎస్ లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పోలీస్ స్టేషన్లలో కేసులు, నేర సమాచారం మరియు ఇతర వివరాల డేటా నమోదును సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, వేగం పెంపొందించేందుకు సీసీటీఎన్ఎస్ కీలకంగా పనిచేస్తుందని తెలిపారు.

నేరాల నియంత్రణ, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, కేసుల దర్యాప్తు పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోని ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో తప్పనిసరిగా పాటిస్త వంటి జాతీయ స్థాయి పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగిస్తు సైబర్ నేరాల దర్యాప్తును మరింత వేగవంతంగా, పారదర్శకంగా, ఫలితాల సాధనకు అనుకూలంగా నిర్వహించవచ్చని తెలిపారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తూ, సైబర్ మోసాల పట్ల గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.పోక్సో, గ్రేవ్, నాన్–గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈశిక్షణ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు..

# ఇసుక ర్యాంపులతో గ్రామ ప్రజల మధ్య గొడవలు : టిడిపి, సిపిఐ నాయకులు.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 18.**



–ప్రజల మధ్య సమైక్యతకు అధికార పార్టీ నాయకులు చొరవ చూపాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం ,జానంపేట పంచాయతీలో నెలకొన్న పరిస్థితులపై టీడీపీ, సీపీఐ నాయకులు జానంపేట గ్రామం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జానంపేట పంచాయతీలో ఇసుక ర్యాంపుల వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై గ్రామ ప్రజలు రెండు వర్గాలుగా చీలిపోవడంతో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయని టీడీపీ, సీపీఐ నాయకులు పేర్కొన్నారు.ఈ పరిస్థితుల్లో గ్రామంలో ప్రధాన రాజకీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, పంచాయతీ పాలకవర్గంతో కలిసి పెద్దన్న పాత్ర పోషించి సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఉందని వారు అన్నారు.జానంపేటలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులను, సంబంధిత వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, ఇసుక ర్యాంపుల వ్యవహారంపై సమగ్రంగా చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు.గ్రామంలో విభేదాలు పెరగకుండా, ప్రజల మధ్య ఐక్యతను కాపాడుతూ సమస్యను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని టీడీపీ, సీపీఐ నాయకులు కోరారు. అవకాశాలు ఉండి కూడా ఈ సమస్యను పరిష్కరించకుండా చూసి చూడనట్టు ఉంటే ప్రజాగ్రహం ముందు ఎవరైనా తలవంచాల్సి వస్తుందని అలా కాకుండా ప్రజలు నమ్మి మనల్ని నాయకులుగా ఎన్నుకున్నందుకు సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత మీదే అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ పత్తిపాటి నాగేశ్వరరావు ,టిడిపి పార్లమెంటు నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు, సిపిఐ మండల కార్యదర్శి తోగోటి కుమార్, టిడిపి సీనియర్ నాయకులు ధర్మరాజు శంకర్ పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీఐ వెంకటేశ్వరరావు.




**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 18.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండలం బయ్యారం క్రాస్ రోడ్ నందు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో చేస్తున్న తనిఖీలలో భాగంగా ఏడుళ్ల బయ్యారం పోలీస్ లు డ్రగ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చిన యువకున్ని న్యాయస్థానం నుండి ఉత్తర్వులు తీసుకొని భద్రాచలం డి అడిక్షన్ సెంటర్ కి పంపించడం జరిగిందని బయ్యారం పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు పినపాక, కరకగూడెం మండలాల యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యంతో పాటు కుటుంబ, సామాజిక జీవితం కూడా తీవ్రంగా ప్రభావితమవుతుందని పేర్కొన్నారు.

యువత చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా క్రీడలు, విద్య, ఉపాధి నైపుణ్యాలపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి : ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 18.**



పినపాక మండలం ,రాజుపేట గ్రామానికి చెందిన ఊసం గ్రీష్మ తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో బీఏ ఎకనామిక్స్ కోర్సులో సీటు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గ్రీష్మను అభినందించి, ఉన్నత విద్యలో మరింతగా రాణించి మంచి భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత లక్ష్యాలను సాధించి, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు, పొట్లపల్లి సర్పంచ్ తాళ్ల గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 18.**

పినపాక మండలం , గోపాలరావుపేట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సబ్బండ వర్గాల రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందని గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం వీరయ్య గౌడ్ అన్నారు.గ్రామ పెద్దలు ఊడుగుల రామచంద్రు మాట్లాడుతూ అణగారిన వర్గాల నుంచి ఎదిగి, వారినే తన పోరాట శక్తిగా మలుచుకుని తెలంగాణ నేలపై స్వీయపాలనకు పునాది వేసిన అసాధారణ ప్రజాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పినపాక మండల గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి మల్లేష్ గౌడ్, కొంపెల్లి సంతోష్ గౌడ్, కొంపెల్లి రమేష్ గౌడ్, రేసు కోటేష్ గౌడ్, జలగం అశోక్ గౌడ్, కొంపెల్లి వెంకన్న గౌడ్‌తో పాటు గౌడ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వరల్డ్ ఫోటోగ్రఫీ డే ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా

**సాన్వి డిజిటల్ ఫోటోగ్రాఫర్**
**పాలోజి శంకర్ చక్రి తీసిన అద్భుత చిత్రాలు**
**ఫోటోగ్రఫీ లో రాణిస్తున్న పాలోజి శంకర్ చక్రి**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగష్టు 18**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన పాలోజి శంకర్ చక్రి గత 28 సంవత్సరాల నుండి ఫోటో గ్రాఫర్ గా వృత్తిని ఎంచుకొని చిన్నతనం నుండే ఫోటోగ్రఫీ రంగం వైపు అడుగు వేసి తన అన్న ఫోటోగ్రాఫర్ కాగా అన్నతో కలిసి ఫోటోగ్రఫీ నేర్చుకొని ఫోటోగ్రఫీ రంగంలోనే ఉండి ఎన్నో మనసుకు హత్తుకునే ఛాయాచిత్రాలు తన మెలికలతో ఎన్నో ఛాయా చిత్రాలను తీసి ఫోటోగ్రఫీ రంగంలో రాణిస్తూ బ్లాక్ అండ్ వైట్ రీల్ ఫోటో నుంచి డిజిటల్ ఫోటోల వరకు అద్భుత చిత్రాలు ఎన్నో తీసి పలు సర్టిఫికెట్స్ సెలెక్ట్ అయిన ఫొటోస్ తీసిన ఎన్నో అద్భుతాలు ఉన్నాయి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తాను తీసిన చాయ చిత్రాలను పలువురిని ఆకట్టుకున్న చిత్రాలను తీసి మన్ననాలు పొందారు పొందుతున్నారు సాన్వి డిజిటల్ ఫోటో స్టూడియో నిర్వాకులు పాలోజి శంకర్ చక్రి

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తీసిన ఛాయాచిత్రాలు


# భారత స్వాతంత్ర్య పోరాట సేనాధిపతి ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ అమర్ రహే.

**జనసముద్రం న్యూస్ ఆగస్టు 18**
**బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సేనలను ధైర్యంగా ఎదుర్కొంటూ తెల్లదొరలను మన దేశం నుండి తరిమికొట్టు నిమిత్తం ఆజాద్ హింద్ ఫౌజ్ పేరుతో సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటిష్ మూకలను ధైర్యంగా ఎదురించి పోరాడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు సమర్పిస్తున్నట్లు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల రవికుమార్ తెలిపారు. నేటి యువత నేతాజీ అడుగుజాడలలో నడుస్తూ భారత శత్రుదేశాలను అణచివేయడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలని రవికుమార్ పేర్కొన్నారు. ఇదే మనము నేతాజీ కి ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు.

# నేరేడ్‌మెట్‌లో సూర్య భగవాన్ విగ్రహ ప్రతిష్ఠ




**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 18**

నేరేడ్‌మెట్: నేరేడ్‌మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో ఆగస్టు 19న సూర్య భగవాన్ విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు.

ఉదయం 7:15 గంటలకు ప్రారంభమయ్యే ఈ పవిత్ర కార్యక్రమాన్ని శ్రీ శ్రీ శ్రీ విద్యాశంకర భారతి స్వామివారి చేతుల మీదుగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సూర్య భగవానుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు కోరారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాలతో కూడిన పాంప్లెట్లను భక్తులకు పంపిణీ చేస్తున్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య



**వెల్దండ,ఆగష్టు,19(జనసముద్రం న్యూస్)**

మండల పరిధిలోని చెర్కూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎనిమిదో వార్డులో మంగళవారం వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య పాత ఇళ్ల ప్రాంగణాల వద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలు చెత్తాచెదారాన్ని ఆయనే స్వయంగా పారపట్టి తొలగించారు, అనంతరం వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య మాట్లాడుతూ వర్షాకాలం పరిసరాలు పరిశుభ్రత దృష్ట్యా దోమలు వ్యాపించకుండా, సంక్రమించకుండా ఉండేందుకు ముందస్తుగా ఈ పరిశుద్ధ పనులు చేపట్టినట్లు తెలిపారు, అలాగే గ్రామస్తులు కూడా తమ ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను నిల్వ ఉంచకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 18**



బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా నేరేడ్‌మెట్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో బహుజన కులాల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు వగ్గు చంద్రశేఖర్ రావు, బీజేపీ మల్కాజిగిరి–-మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గున్నాల లక్ష్మణ్ గౌడ్, బహుజన నాయకులు అప్పాల శ్రీనివాస్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు జోగు శ్రీనివాస్, బీజేపీ నాయకులు సత్యనారాయణ, టీడీపీ నాయకులు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను, బహుజన సమాజానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.

# ప్రజాబాట -- వాక్ అలోంగ్ ది లైన్" కార్యక్రమం

**హైదరాబాద్, ఆగస్టు 18, 2026**

సీఎండీ ఆదేశాల మేరకు 21 సర్కిల్స్‌లో విస్తృతంగా ప్రజాబాట కార్యక్రమం -- మోతీనగర్ బృందాన్ని అభినందించిన టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ

టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు సంస్థ పరిధిలోని 21 సర్కిల్స్‌లో "ప్రజాబాట -- వాక్ అలోంగ్ ది లైన్" కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది విస్తృతంగా నిర్వహించారు విద్యుత్ సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, వినియోగదారులతో ప్రత్యక్షంగా మమేకమవుతూ విద్యుత్ సేవలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది

హైదరాబాద్, సైఫాబాద్, ఇంద్రాపార్క్, కవాడిగూడ, ఆస్మాన్‌గఢ్, షేక్‌పేట్, బేగంబజార్, ట్రూప్‌బజార్, సుల్తాన్‌బజార్, జనరల్‌బజార్, చార్మినార్, యూసుఫ్‌గూడ, హిమాయత్‌సాగర్, ఆర్సీ పురం, శామీర్‌పేట్, కీసర, జీడిమెట్ల, మేడ్చల్, సిద్ధిపేట, గజ్వేల్, సూర్యాపేట, మిర్యాలగూడ, నల్గొండ, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో అధికారులు ప్రజాబాట కార్యక్రమాల్లో పాల్గొన్నారు

ఈ సందర్భంగా 11 కేవీ ఫీడర్లపై "వాక్ అలోంగ్ ది లైన్" నిర్వహించి, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు, తీగలపై పెరిగిన క్లైంబర్స్‌ను తొలగించారు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (డీటీఆర్‌లు) వద్ద యార్డ్ క్లీనింగ్, దెబ్బతిన్న బుష్‌రాడ్లు, హెచ్‌ఆర్‌సీ బేస్‌లు, లింకుల మార్పిడి, ఏబీ స్విచ్‌ల మరమ్మతులు, లోడ్ బైఫర్కేషన్, స్పేసర్ల ఏర్పాటు వంటి నిర్వహణ పనులను చేపట్టారు



మిర్యాలగూడ, త్రిపురారం, దామరచర్ల, నందిపాడు, రూప్లా తండా, అనంతగిరి, పోచంపల్లి, తిరుమలగిరి, చెన్నవెల్లి, కొల్లాపూర్, బీరంగూడ, బాలాజీనగర్, ధూలపల్లి, పెద్దకొడూరు, నర్సన్నపేట, నాగారం మండలం, బడేపల్లి, పుత్లిబౌలి తదితర గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అధికారులు స్థానిక ప్రజలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో సమావేశమై విద్యుత్ సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు

అలాగే టీవీ టవర్ పరిసర ప్రాంతాలు, పాఠశాలలు, ప్రజా వినియోగ ప్రాంతాల్లోని విద్యుత్ మౌలిక సదుపాయాలను పరిశీలించి భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారు పలు ప్రాంతాల్లో 100 కేవీఏ, 160 కేవీఏ, 500 కేవీఏ డీటీఆర్‌లకు నిర్వహణ పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరా విశ్వసనీయతను మెరుగుపరిచారు

ఈ సందర్భంగా హైదరాబాద్ నగరంలోని మోతీనగర్ సెక్షన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో నిర్వహిస్తున్న ప్రజాబాట కార్యక్రమాన్ని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు ఆకస్మికంగా పరిశీలించారు ఆ ప్రాంతం గుండా ప్రయాణిస్తున్న ఆయన తన వాహనాన్ని ఆపి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న విద్యుత్ నిర్వహణ పనులు,



భద్రతా చర్యలు, వినియోగదారులతో అధికారులు మమేకమవుతున్న తీరును పరిశీలించి మోతీనగర్ సెక్షన్ సిబ్బందిని అభినందించారు

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించడంలో సిబ్బంది అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్న శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి గారు, ఇదే ఉత్సాహంతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు సీఎండీ గారి ప్రశంసలు మోతీనగర్ బృందానికి మరింత ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని అందించాయని అధికారులు తెలిపారుప్రజాబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ వినియోగదారులతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, క్షేత్రస్థాయిలోనే పరిష్కార చర్యలు చేపట్టడం వల్ల సేవల నాణ్యత మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉందని పేర్కొన్నారు

## ఏఐ, స్మార్ట్ గ్రిడ్లు, స్మార్ట్ మీటరింగ్‌తో విద్యుత్ రంగంలో కొత్త దిశగా టీజీఎస్పీడీసీఎల్ -- ఇండియా ఎనర్జీ సమ్మిట్‌లో సీఎండీ జితేష్ వి పాటిల్

హైదరాబాద్‌లోని హైటెక్స్--నోవాటెల్‌లో నిర్వహించిన ఇండియా ఎనర్జీ సమ్మిట్ & ఎక్స్‌పో 2026 కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ఘనంగా ప్రారంభించారు ప్రారంభ సమావేశంలో ఆయన తెలంగాణను పెట్టుబడిదారులకు స్వర్గధామంగా, క్లీన్ ఎనర్జీ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారుఈ సమ్మిట్‌లో తెలంగాణ ప్రభుత్వ ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ట్రాన్స్‌కో ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ డి కృష్ణ భాస్కర్, ఐఏఎస్, టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి పాటిల్, ఐఏఎస్, టీజీఎన్‌పీడీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ కె వరుణ్ రెడ్డి, ఐఏఎస్ తదితరులు పాల్గొన్నారుసమ్మిట్‌లో నిర్వహించిన "మాడర్నైజింగ్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్: స్మార్ట్ గ్రిడ్స్ ఫర్ ఎ రిలయబుల్ పవర్ ఫ్యూచర్" అంశంపై జరిగిన ప్యానెల్ చర్చలో పాల్గొన్న టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి పాటిల్, ఐఏఎస్ సంస్థలో అమలు చేస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు (ఏఐ), నెట్‌వర్క్ మ్యాపింగ్, స్మార్ట్ మీటరింగ్ కార్యక్రమాల గురించి వివరించారుమాట్లాడుతూ, టీజీఎస్పీడీసీఎల్‌లో ప్రతిరోజూ, ప్రతి వారం స్థాయిలో విద్యుత్ వ్యవస్థ పనితీరుపై సమగ్ర విశ్లేషణలు నిర్వహిస్తున్నామని తెలిపారు కృత్రిమ మేధస్సు సాంకేతికత అందుబాటులోకి రావడంతో తక్కువ సమయంలోనే భారీ స్థాయిలో డేటా విశ్లేషణ చేయగలుగుతున్నామని, దీని ద్వారా విలువైన అవగాహనలు పొందుతూ నష్టాలను తగ్గించడంతో పాటు వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారుగతంలో మీటరింగ్ మౌలిక సదుపాయాల ద్వారా అంతరాయాలు, లోపాలను గుర్తించి చర్యలు తీసుకునేవారని, ప్రస్తుతం ఒక వారంలో సంభవించిన అన్ని ట్రిప్పింగ్స్‌ను గుర్తించి వాటి మూలకారణాలను విశ్లేషిస్తూ, సమస్యాత్మక ఫీడర్లను



గుర్తించి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారుజూలై నెలలో సంస్థ విద్యుత్ నెట్‌వర్క్‌కు సంబంధించిన ఎండ్-టు-ఎండ్ నెట్‌వర్క్ మ్యాపింగ్ పూర్తి చేసినదని తెలిపారు ప్రస్తుతం వినియోగదారు యూఎస్‌సీ (ఖాతా) నంబర్ ఆధారంగా సంబంధిత విద్యుత్ సరఫరా ఏ పోల్, ఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్, ఏ సబ్‌స్టేషన్, ఏ ఫీడర్ మరియు ఏ విద్యుత్ మూలం ద్వారా అందుతోందో ఖచ్చితంగా గుర్తించగల సామర్థ్యాన్ని సంస్థ సాధించిందని చెప్పారుఈ మ్యాపింగ్ ద్వారా సామర్థ్య విస్తరణ కార్యక్రమాలను మరింత శాస్త్రీయంగా అమలు చేస్తున్నామని, ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న లోడ్‌ను విశ్లేషించి అవసరమైన చోట సామర్థ్య పెంపు పనులు వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారుహైదరాబాద్ నగరంలోని ప్రధాన పట్టణ ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్ కేబులింగ్ (అండర్‌గ్రౌండ్ కేబులింగ్) విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దీని ద్వారా వాతావరణ సంబంధిత అంతరాయాలు తగ్గడమే కాకుండా నగర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారుస్మార్ట్ మీటరింగ్ అమలుపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, స్మార్ట్ మీటర్లు కేవలం ఆదాయ పరిరక్షణకే కాకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయాలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు దోహదపడతాయని చెప్పారు వినియోగదారులు ఫిర్యాదు చేయకముందే సమస్యలను గుర్తించి పరిష్కరించే అవకాశం స్మార్ట్ మీటరింగ్ ద్వారా లభిస్తుందని వివరించారుస్మార్ట్ మీటర్ల కారణంగా విద్యుత్ బిల్లులు పెరుగుతాయనే అభిప్రాయాలు వాస్తవానికి దూరమని పేర్కొన్న ఆయన, ఈ సాంకేతికత వినియోగదారులకు మరింత పారదర్శకతను అందిస్తుందని చెప్పారు విద్యుత్ వినియోగం, బిల్లింగ్ వివరాలను వినియోగదారులు ఎప్పటికప్పుడు స్వయంగా పర్యవేక్షించుకునే అవకాశం స్మార్ట్ మీటర్ల ద్వారా కలుగుతుందని వివరించారుడిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) చట్టం నేపథ్యంలో వినియోగదారుల డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, టీజీఎస్పీడీసీఎల్‌కు బలమైన సాంకేతిక మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన ఐటీ బృందం ఉన్నందున వినియోగదారుల డేటా గోప్యత పూర్తిగా సురక్షితంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారుటీజీఎన్‌పీడీసీఎల్, టీజీఎస్పీడీసీఎల్ సంస్థలు త్వరలోనే స్మార్ట్ మీటర్ల అమలుకు ముందుకు సాగనున్నాయని, ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు తెలంగాణ ఇంధన శాఖ ఆలోచనలను అత్యంత వేగంగా కార్యరూపంలోకి తీసుకువస్తోందని, విద్యుత్ రంగంలో జరుగుతున్న ఆధునిక మార్పులు రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలబెడుతున్నాయని పేర్కొన్నారుఅనంతరం టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి పాటిల్ ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన వివిధ విద్యుత్, పునరుత్పాదక ఇంధన, సాంకేతిక ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి పరిశీలించారు ప్రదర్శనలో పాల్గొన్న సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు, విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులపై వివరాలు తెలుసుకున్నారుఈ సమ్మిట్‌లో టీజీఎస్పీడీసీఎల్ తరఫున డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటీ) శ్రీ వి శివాజీ గారు, డైరెక్టర్ (కమర్షియల్) శ్రీ చక్రపాణి గారు, సంస్థ పరిధిలోని 21 సర్కిళ్ల డివిజనల్ ఇంజనీర్లు (ఆపరేషన్), అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు (ఆపరేషన్) పాల్గొన్నారు వివిధ సాంకేతిక సెషన్లు, ప్రదర్శనలను పరిశీలించి విద్యుత్ పంపిణీ రంగంలో తాజా ఆవిష్కరణలు, డిజిటల్ పరిష్కారాలపై అవగాహన పొందారు

# జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద వన్-వే నిబంధనలు :

**ప్రయాణికుల సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ (ఆర్టీసీ) ప్రత్యేక బస్సు రూట్ల క్రమబద్ధీకరణ**

**కేబీఆర్ పార్క్ చుట్టూ మారిన ప్రయాణ మార్గాలు & బస్సు స్టాప్‌ల వివరాలు**

జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ మరియు కేబీఆర్ పార్క్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా అమలు చేస్తున్న వన్-వే (ఒకే-మార్గం) నిబంధనల దృష్ట్యా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ ఆర్టీసీ (ఆర్టీసీ) ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన బస్సు రూట్లలో స్వల్ప మార్పులు చేస్తూ, బస్సు స్టాప్‌లు మరియు స్టేజీల వివరాలను టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్రకటనలో వెల్లడించింది

మారిన నిబంధనల ప్రకారం క్రింది ప్రధాన రూట్లలో బస్సు సర్వీసుల ప్రయాణ మార్గాలను క్రమబద్ధీకరించడం జరిగింది:

రూట్ నం 127కె: కొండాపూర్ – కోఠి

రూట్ నం 22పా: పటాన్‌చెరు – కోఠి

రూట్ నం 47ఎ: మణికొండ – సికింద్రాబాద్ / జీడీఎం

రూట్ నం 10ఎ: కొండాపూర్ – సికింద్రాబాద్

కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రయాణించే బస్సులు క్రింది మార్గం ద్వారా అందుబాటులో ఉంటాయి

ప్రయాణ మార్గం

రూట్ నం 47ఎ (సికింద్రాబాద్/జీడీఎం – మణికొండ)

అప్ జర్నీ (సికింద్రాబాద్ నుండి మణికొండ)

సికింద్రాబాద్ బేగంపేట నాగార్జున సర్కిల్ ఎల్విప్రసాద్ బసవతారకం హాస్పిటల్ బీఆర్ఎస్ భవన్ ఎమ్మెల్యే కాలనీ ఒమేగా అపోలో ఆస్పత్రి ఫిల్మ్ నగర్ దర్గా మణికొండ

డౌన్ జర్నీ (మణికొండ నుండి సికింద్రాబాద్ ):

మణికొండ పంచవటి కాలనీ దర్గా ఫిల్మ్ నగర్ జర్నలిస్ట్ కాలనీ జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ అన్నపూర్ణ స్టూడియో ఎల్విప్రసాద్ హాస్పిటల్ టీవీ9 (మసీద్) పంజాగుట్ట పిఎస్ ఆర్టీ కాలేజ్ పోలీస్ లైన్ ప్లాజా సికింద్రాబాద్

రూట్ నం 10ఎ: సికింద్రాబాద్ – కొండాపూర్

సికింద్రాబాద్ బేగంపేట మైత్రివనం యూసఫ్ గూడ ఎక్స్ రోడ్స్ వెంకటగిరి నవయుగ పెద్దమ్మ గుడి మాదాపూర్ పోలీసు స్టేషన్ కొండాపూర్

డౌన్ జర్నీ 10ఎ: కొండాపూర్ – సికింద్రాబాద్

కొండాపూర్ పెద్దమ గుడి జూబ్లీ చెక్‌పోస్ట్ వెంకటగిరి యూసఫ్ గూడ మైత్రివనం బేగంపేట సికింద్రాబాద్

రూట్ నం 22పా: కోఠి – పటాన్‌చెరు

కోఠి లకిడికపూల్ మసబ్ ట్యాంక్ నాగార్జున సర్కిల్ ఎల్విప్రసాద్ బసవతారకం హాస్పిటల్



బీఆర్ఎస్ భవన్ ఎమ్మెల్యే కాలనీ ఒమేగా అపోలో ఆస్పత్రి జర్నలిస్ట్ కాలనీ జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ పెద్దమ్మ గుడి మాదాపూర్ పీఎస్ పటాన్ చెరు

డౌన్ జర్నీ రూట్ నం 22పా: పటాన్‌చెరు – కోఠి

పటాన్‌చెరు మాదాపూర్ పీఎస్ పెద్దమ్మ గుడి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ అన్నపూర్ణ స్టూడియో ఎల్విప్రసాద్ నాగార్జున సర్కిల్ మాసబ్ ట్యాంక్ లకడికపుల్కోఠి

రూట్ నం 127: కోఠి – కొండాపూర్

కోఠి లకడికపూల్ మసబ్ ట్యాంక్ పెన్షన్ హౌస్ ఎమ్మెల్యే కాలనీ అపోలో ఆస్పత్రి రోడ్డు నంబర్ 45 మాదాపూర్ పీఎస్కొండాపూర్

డౌన్ జర్నీ రూట్ నం 127: కొండాపూర్ – కోఠి

కొండాపూర్ మాదాపూర్ పీఎస్ రోడ్డు నంబర్ 45 జర్నలిస్ట్ కాలనీజూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ అన్నపూర్ణ స్టూడియో ఎల్విప్రసాద్ బసవతారకం హాస్పిటల్ బిఆర్ఎస్ భవన్ ఎమ్మెల్యే కాలనీపెన్షన్ హౌస్మాసబ్ ట్యాంక్ కోఠి

ప్రయాణికులకు విజ్ఞప్తి:

జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, బంజారాహిల్స్, రోడ్ నంబర్ 45 మరియు పరిసర ప్రాంతాల వైపు వెళ్లే ప్రయాణికులు ఈ మారిన బస్సు రూట్లను, స్టాప్‌లను గమనించి తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులను నడిపించేందుకు కూడా తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు

# అక్రమ కేసులతో ఉద్యమాన్ని అణచలేరు బడికల శ్రావణ్



చెన్నూరు పట్నంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రోద్బలంతో బనాయించిన అక్రమ కేసులో చెన్నూర్ కోర్టుకు హాజరైన బి ఆర్ యస్ వి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ వారితో పాటు 8 మంది కార్యకర్తలు చెన్నూరు కోర్టుకుహాజరయ్యారు.విద్యార్థులు, యువత సమస్యలపై ప్రశ్నిస్తున్న గొంతులను అక్రమ కేసులతో అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బడికల శ్రావణ్ ఆరోపించారు. కేసులు, బెదిరింపులకు భయపడేది లేదని బి ఆర్ యస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ నేతృత్వంలో ప్రజలు విద్యార్థుల పక్షాన నిలబడి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష నాయకులు, విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఉద్యమాలనుఅణచివేయాలని చూస్తే ప్రజాక్షేత్రంలో ప్రజలే సమాధానం చెబుతారని హెచ్చరించారు.

# తిర్యాణిలో ఘనంగా పాపన్న గౌడ్ 367వ జయంతి వేడుకలు

తిర్యాణి గౌడ సంఘం ఆధ్వర్యంలో వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 367 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను యువతకు ఆదర్శంగా తీసుకోవాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మడవి రాజేష్, మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మార్క శంకర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మగోని శంకర్ గౌడ్, మండల అధ్యక్షులు జంగోని అశోక్ గౌడ్,గౌడ సంఘ నాయకులు, రంగు వైకుంఠ గౌడ్, పెరుమండ్ల బాలేష్ గౌడ్, గుర్రపు బాపుగౌడ్,తిగల నర్సా గౌడ్ రంగు లచ్చ గౌడ్, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి బీఆర్ఎస్‌కు భారీ షాక్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 18**





మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్ ఏ.కే. మురుగేష్ తో కలిసి పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నరసింహస్వామి మాజీ ఆలయ చైర్మన్ జీ. కృష్ణ గౌడ్, జీ. జగదీష్ గౌడ్, జీ. ఎల్లేష్, కే. శ్రీనివాస్ రెడ్డి, ఏ. శ్రీనివాస్ గౌడ్, మొగిందర్, దేవి, ఈశ్వర్, బాలరాజ్, సూరి, మల్లారెడ్డి, సాయి చారి, షేక్ అబ్బాస్, అబ్బన్న, నరసింహ, స్వామి కుమార్, సైదులు, రాజు, విక్రమ్, రాజేష్, బోర్నెల్ శ్రీనివాస్, వెంకట్, రాజ్, లక్ష్మణ్ నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మల్కాజిగిరి ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు రోడ్డు భద్రతపై అవగాహన.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.18.**





ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు రోడ్డు భద్రతపై అవగాహనకృష్ణ జిల్లా ఎస్పీ వి విద్యా సాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాలు మేరకు గుడివాడ డి.ఎస్.పి.పి. శ్రీనివాసరావు. సారథ్యంలో జె.ఆర్.కె. హనీష్ సీఐ.గుడివాడ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు రోడ్డు భద్రతా నిబంధనలు, విధి నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు మరియు కండక్టర్ల విధులు, బాధ్యతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను సురక్షితంగా నడపడం, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండటం వంటి అంశాలను వివరించారు. కండక్టర్లు ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు, టికెట్ జారీ, ప్రయాణికుల భద్రత తదితర విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్ బాబు , ఆర్టీసీ డిపో మేనేజర్ జె. సత్యనారాయణ, ఆర్టీసీ అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ జి. కేశవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగూరు నారాయణ

- ప్రతి నెలా స్థానిక సమస్యల పరిశీలనకు అధికారుల బృందం
- శ్రీనివాస నగర్ సమస్యల పరిష్కారానికి మంత్రి పొంగూరు నారాయణ హామీ
- నెల్లూరు కార్పొరేషన్‌లో నెలకు ఒక రోజు అధికారుల నేరుగా పరిశీలన,మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగస్టు 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నగర ప్రజలను అభివృద్ధి పనుల్లో భాగస్వాములను చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం 4వ డివిజన్, శ్రీనివాస నగర్ 3వ వీధిలో శ్రీనివాస నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాసులు రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మంత్రి, నగర కార్పొరేషన్ పరిధిలోని 42 రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పరిధిలోకి ప్రతి నెలా ఒక ప్రత్యేక రోజున శానిటేషన్, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ విభాగాల అధికారుల బృందం నేరుగా వచ్చి స్థానిక సమస్యలను పరిశీలిస్తుందని ప్రకటించడమే కాకుండా, శ్రీనివాసనగర్‌పరిధిలోనిడ్రైనేజీపునర్నిర్మాణం..సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..అసోసియేషన్ సెక్రటరీ ఎం. రాజగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎస్. రమణారెడ్డి, కే. కేశవరెడ్డి, మాధవరావు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది.ఈ కార్యక్రమంలో కమిషన్ నందన్,మేయర్ సుజాత,డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్,నగర అధ్యక్షుడు మామిడాల మధు,
4వ డివిజన్ అధ్యక్షులు నారాయణ రెడ్డి,రంగనాథస్వామి ఆలయ చైర్మన్ లెక్కల వెంకారెడ్డిలతో పాటు మునగాల శ్రీనివాసులు రెడ్డి, హబీబ్ మరియు వావిళ్ల బాబు, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రశాంత్ కిషోర్ అభినందనలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి





నవులూరి శివారెడ్డి,అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్,**
**పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆగష్టు 18;**

జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్(పీకే) ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం బీహార్ శాసనసభలో స్పీకర్ ప్రేమ్ కుమార్ సమక్షంలో బంకిపూర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆగస్టు 3వ తేదీన బీహార్‌లోని బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో పీకే ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే నవులూరి శివారెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ.. 1995 నుండి బీజేపీ కంచుకోటగా ఉన్న ఈ స్థానాన్ని దక్కించుకున్న పీకే.. బీజేపీకి గట్టి దెబ్బ కొట్టి చరిత్రాత్మక ఎన్నికల రంగ ప్రవేశం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 64,151 ఓట్లు సాధించిన పీకే.. బీజేపీకి చెందిన నీరజ్ కుమార్‌ను 19,324 ఓట్ల తేడాతో ఓడించారని అన్నారు. అలాగే బీహార్ రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించాలని శివారెడ్డి ఆకాంక్షించారు.

# నేడు నెల్లూరులో “అగ్రి ఎక్స్‌పో మరియు కిసాన్ మేళా2026”

**నెల్లూరు, ఆగస్టు 18, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

ఎల్‌నినో ప్రభావం, పంట ఆరోగ్య సంరక్షణపై శాస్త్రవేత్తలతో రైతులకు ప్రత్యక్ష అవగాహన

రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా తీర్చిదిద్దడం, వ్యవసాయ మరియు అనుబంధ రంగాల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం లక్ష్యంగా “అగ్రి ఎక్స్‌పో మరియు కిసాన్ మేళా2026” కార్యక్రమాన్ని ఆగస్టు 19వ తేదీన నెల్లూరులోని ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు.

ఉదయం 9.00 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖలకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతలు, వినూత్న వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ టెక్నాలజీ, ఆధునిక విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, సూక్ష్మపోషకాలు, పశుసంవర్ధక పరికరాలు, మత్స్యపాలన సాంకేతికతలు, ఉద్యానవన పరికరాలు, ఇతర నూతన ఆవిష్కరణలను ప్రదర్శించనున్నారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతుల ప్రత్యక్ష ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల నిర్వహణ, పంట ఆరోగ్య సంరక్షణ, చీడపీడలు మరియు తెగుళ్ల నివారణ, సమగ్ర పంట ఆరోగ్య నిర్వహణ, ఆధునిక సాగు పద్ధతులు తదితర అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలకు సమాధానాలు అందించనున్నారు.

అదేవిధంగా, ప్రభుత్వ పథకాలపై అవగాహన, వ్యవసాయ నిపుణుల సలహాలు, ప్రత్యక్ష సాంకేతిక ప్రదర్శనలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించబడతాయి.

వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు చెందిన యంత్రాలు, పరికరాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాంకేతిక ఉత్పత్తుల తయారీదారులు, డీలర్లు, స్టార్టప్‌లు, వివిధ సంస్థలు, రైతులు, వ్యవసాయ విద్యార్థులు మరియు వ్యవసాయ రంగంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అగ్రి ఎక్స్‌పో మరియు కిసాన్ మేళా2026లో పాల్గొని, శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలు మరియు సాంకేతిక ప్రదర్శనలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కోరారు.

# శ్రీ భువనేశ్వరి దేవి మాత ఆలయ పునః ప్రారంభోత్సవానికి డాక్టర్ శంకర్ కు ఆహ్వానం






**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 18:**

కడప నగరం చలమారెడ్డి పల్లిలోని కైలాసపురి నందు వెలసిన శ్రీ భువనేశ్వరి దేవీ మాత ఆలయములో ఈనెల 21 బుధవారంజరిగే పునః ప్రారంభ మహోత్సవ కార్యక్రమానికి ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ ను విశిష్ట అతిధిగా ఆహ్వానించారు.అలాగే ఈ ధార్మిక కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా బ్రహ్మంగారి మఠం తోట్లపల్లి లోని ఆచలానంద ఆశ్రమ అధిపతి శ్రీ విరజానందస్వామి,మృత్యుంజయశ్వర సర్వమంగళ పీఠం వ్యవస్థాపకులు రామకృష్ణ కవి కూడా పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. దేవాలయానికి నూతనంగా నిర్మించిన గోపురం శిఖర కలశ ప్రతిష్టాపన లో భాగంగాశు
క్రవారంఉదయంనుంచికళాశారాధన,యాగశాలపూజ,పూర్వ
ప్రోక్షణ.ఆవాహనాది క్రమము,కుంభాభిషేకము,విశేష పూజలు ఉంటాయి దివ్య మంగళ హారతి అనంతరము అన్నప్రసాద వితరణ ఉంటుందని జై మాతా భువనేశ్వరి కమిటీ తెలిపింది

# నెల్లూరు జిల్లాలో మెగా రుణమేళా నిర్వహణకు బ్యాంకర్లకు సూచన.

- బ్యాంకులు, నాబార్డు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- రుణమేళా నిర్వహణకు ఎంపీగా పూర్తి సహకారం అందిస్తా
-2025-26లో 128 శాతంతో జిల్లా బ్యాంకర్ల బృందం పనితీరు అభినందనీయం
-ఈ ఏడాది టార్గెట్‌లో ఇప్పటికే మంచి ప్రగతి





**నెల్లూరు, ఆగస్టు 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లాలో ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాల సబ్సిడీలను మరింత దగ్గర చేసేందుకు మెగా రుణమేళా నిర్వహించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లా యంత్రాంగానికి సూచించారు. బ్యాంకులు, నాబార్డ్, ప్రభుత్వ శాఖలు కలిసి పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లో కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన జరిగిన జిల్లా సంప్రదింపుల కమిటీ ( డిసిసి ), జిల్లా స్థాయి సమీక్షా కమిటీ ( డి ఎల్ ఆర్ సి ) సమావేశంలో ఎంపీ గారు మాట్లాడారు.
పల్నాడు జిల్లా నరసరావుపేట తరహాలో నెల్లూరులో మెగా రుణమేళా నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహించిన క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ ద్వారా 1.04 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల విలువైన రుణాలు, సబ్సిడీలు ఒకే రోజు అందజేశారని ఎంపీ గుర్తుచేశారు. అదే స్థాయిలో నెల్లూరు జిల్లాలో కూడా అర్హులైన ప్రజలకు గరిష్ఠంగా మేలు జరిగేలా ఒక కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ని, బ్యాంకర్లను కోరారు. అధికారులు, బ్యాంకర్లు చర్చించుకుని స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.
టార్గెట్‌ను మించి పనిచేస్తున్న జిల్లా బృందంజిల్లాలో బ్యాంకింగ్ రంగం చూపిస్తున్న పురోగతిని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అభినందించారు. గతేడాది 128 శాతం పనితీరు కనబరిచారని, ఈ ఏడాది కూడా నిర్దేశించిన లక్ష్యాల కంటే ఎక్కువే సాధిస్తున్నారని కొనియాడారు. ఈ పనితీరు చూస్తుంటే రుణమేళాను కూడా అత్యంత విజయవంతంగా నిర్వహించగలరనే నమ్మకం ఉందన్నారు.
ఎంపీగా నా వంతు పూర్తి సహకారంపార్లమెంట్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడిగా ఉన్నందున ఈ రుణమేళా నిర్వహణకు కావాల్సిన ప్రయోజనాలను, అనుమతులను సాధించడంలో ఎంపీగా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా మన జిల్లా ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచే గొప్ప అవకాశంగా చూడాలని, మన తోటి సోదర సోదరీమణులకు మంచి చేస్తున్నామనే భావనతో ప్రతి అధికారీ పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు శ్రీ మొగిలి వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్.డి.ఎం) మణిశేఖర్, నాబార్డ్ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మేనేజర్ (డి.డి.ఎం) డాక్టర్ బాబు , 27 బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెండవ రోజు శాసనమండలి సమావేశలు ఆగని నిరసన జ్వాలాలు

## మెగా డీఎస్సీ అక్రమాలపై.. సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేసిన,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**నెల్లూరు, ఆగస్టు 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

గుంటూరు జిల్లా శాసనమండలి ఆవరణలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ
డీఎస్సీ అక్రమాలపై మంత్రి శాసనమండలి లో చర్చకురాకుండా పారిపోవడం సిగ్గు చేటు
మంగళవారం మెగా డీఎస్సీ అక్రమాలపై, శాసనమండలిలో ఒక ప్రతిపక్ష పార్టీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చర్చకు సిద్ధమంటుంటే.. తెలుగుదేశం పార్టీ, తోకముడిచి పారిపోతుందన్నారు. శాసనసభలో ప్రగల్బాలు పలుకుతూ, మంత్రి లోకేష్ పక్కనే ఉన్న మండలికి రాకుండా,ఎందుకు జారుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఈరోజుటికి డీఎస్సీ అక్రమాలపై,పలానా రోజు చర్చకు వస్తామని ఎక్కడా అధికార పార్టీ చెప్పలేదన్నారు. అధికార పార్టీ వ్యవహరిస్తున్న విధానాన్ని బట్టి వారు తప్పులు చేశారని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. దీనిపై ఇంత గట్టి పోరాటం చేయడానికి గల కారణం ఇది ఐదు లక్షల మంది అభ్యర్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కాబట్టి అన్నారు.
వైద్యులు, టీచర్ల నియామకాల్లో నిబంధనలు తప్పనిసరి
టీచర్లు,వైద్యులకు, సంబంధించి నియామకం చేసేటప్పుడు అందుకు అర్హత పరీక్షలు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది.
ఎందుకంటే టీచర్, రేపటి సమాజంలో పిల్లల నడవడిక సమాజ భవిష్యత్తు,వారి చేతుల్లో ఉంటుంది,అలాగే ప్రాణం పోసే డాక్టర్ పై, ఎంతోమంది ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉంటుందన్నారు. అలాంటిది ఈ రెండు వృత్తుల్లో,నియామకాలు చేసేటప్పుడు అర్హత కలిగిన వారిని మాత్రమే నియమించాల్సి ఉంటుందన్నారు.సమాజంలో ఒక బాధ్యత గల పౌరుణ్ణ,తయారు చేయగల శక్తి ఉపాధ్యాయుడికి ఉంటుందని,అలాంటి ఉపాధ్యాయుడిని నియమించేటప్పుడు అర్హత లేని వారిని నియమించడం వల్ల, విద్యార్థుల భవితవ్యం దెబ్బతినే పరిస్థితి ఉందన్నారు. ఒక విద్యార్థి రేపటి రోజు ఒక డాక్టర్ ఇంజనీర్ సైంటిస్ట్, ఏమి కావాలన్నా ఈరోజు చదువు చెప్పే ఉపాధ్యాయుడిపై.. ఆ బాధ్యత ఉంటుందన్నారు. అంతటి బాధ్యతగల ఉపాధ్యాయ వృత్తిలో.. నియమించేటప్పుడు కనీసం టెట్, డిస్సీ లాంటి అర్హత పరీక్ష లేకుండా వారిని ఉపాధ్యాయ వృత్తిలో నియమించడం.. ఉపాధ్యాయ వృత్తికే కలంకమన్నారు.



టీచర్ పోస్టులను అమ్మకాని పెట్టడం కూటమి ప్రభుత్వ దౌర్భాగ్యం
ఈరోజు మెగా డీఎస్సీలో టీచర్ పోస్టులను, అమ్మకానికి పెట్టిన, దౌర్భాగ్య పరిస్థితి కూటమి ప్రభుత్వం లోనే జరిగిందన్నారు. ఇదే తరహాలో వెస్ట్ బెంగాల్, హర్యానాలోటీచర్ రిక్రూట్మెంట్ లో విఫలమైతే ఆ ప్రభుత్వాలు దిగిపోవడంతో పాటు విద్యాశాఖ మంత్రిని జైల్లో పెట్టడం జరిగిందన్నారు.
నవీన్ అనే వ్యక్తి ద్వారా పేపర్ లీక
నవీన్ అనే వ్యక్తి ద్వారా పేపర్ లీక్ అయిందన్న ఆధారాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అతని ద్వారా,ఎంతోమందికి డియస్సీ క్వశ్చన్ పేపర్ వెళ్లిందన్నారు. దీనిపై సిబిఐ విచారణ జరిపించాలని ఈరోజు వైఎస్ఆర్సిపి డిమాండ్ చేస్తుంటే కూటమి ప్రభుత్వం,డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మండిపడ్డారు

# కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరించాలి

**నెల్లూరు, ఆగస్టు 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

కూటమి ప్రభుత్వం రాగానే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణాన్ని దాదాపు పూర్తి చేసింది
నెల్లూరు జిల్లాకు దగ్గరగా ఉండే రామాయపట్నం పోర్టు కూడా 81.4 శాతం పూర్తి కావడం సంతోషం
రాష్ట్ర వ్యాప్తంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చివరి దశకు చేరుకోవడం శుభపరిణామం
ఫిషింగ్ హార్బర్ లో కోల్డ్ స్టోరేజీతో పాటు ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు చాలా ముఖ్యమని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను
మత్స్యకారులతో పాటు ఆక్వా రైతులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి
రామాయపట్నం పోర్టులోనూ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను
విశాఖ తర్వాత చెన్నైలోనే కంటైనర్ టెర్మినల్ ఉంది..
ఎగుమతులు, దిగుమతులకు కీలకమైన కంటైనర్ టెర్మినల్ గతంలో నా నియోజకవర్గంలోని కృష్ణపట్నం పోర్టులో ఉండేది
వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే ప్రైవేటు టోలుగేటు తెరిచారు
ట్రాన్స్ పోర్టు చార్జిలో 5 నుంచి 10 శాతం వరకు బలవంతపు వసూళ్లకు పాల్పడటంతో విసిగిపోయి కంటైనర్ టెర్మినల్ ను తమిళనాడులోని ఎన్నూరుకు తరలించేశారు
బియ్యం, మిర్చి, రొయ్యలతో పాటు అనేక వ్యవసాయ ఉత్పత్తులను గతంలో కృష్ణపట్నం నుంచి ఎగుమతి చేసేవారు



ఫార్మా కంపెనీల ముడి సరుకులతో పాటు సోలార్ ప్యానెళ్లు, ఫర్నీచర్, రెన్యూబల్ ఎనర్జీ పరికరాలు, కాస్మోటిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఈవీ కార్ల స్పేర్ పార్టులు తదితర ఉత్పత్తులు దిగుమతి చేసుకునే వారు
రికార్డు స్థాయిలో ఎగుమతులు, దిగుమతులతో కృష్ణపట్నం పోర్టులో దేశంలోని అగ్ర పోర్టుల సరసన ఉండేది.విశాఖ పోర్టుకు మించి ఇక్కడ కార్యకలాపాలు జరిగాయి
అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కృష్ణపట్నం పోర్టు ప్రస్తుతం బొగ్గు, బూడిద, ఐరన్ ఓర్ రవాణాకు పరిమితం కావడం దురదృష్టకరం
బల్క్ కార్గోతో డర్టీ పోర్టుగా మిగిలిపోయింది.ప్రజలు కాలుష్యంలో చిక్కుకుపోగా, కంటైనర్ టెర్మినల్ లేక 10 వేల మంది ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయారు
అదానీ కంపెనీ ఎన్నూరు పోర్టును కొనుగోలు చేసి కంటైనర్ టెర్మినల్ కార్యకలాపాలన్నింటిని అక్కడకు తరలించేయడంతో ఈ పరిస్థితి నెలకొంది
కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను
ఒక్కో షిప్ లో 2 వేల నుంచి 3 వేల వరకు కంటైనర్లు వస్తాయి.ప్రతి కంటైనర్ మీద 10 మంది ఆధారపడి జీవనం సాగించేవారు
కంటైనర్ టెర్మినల్ తరలిపోయినందున మా ప్రాంత యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయినందుకు చాలా బాధపడుతున్నాం
ఎట్టి పరిస్థితుల్లో కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరించాలి
ఈ పోర్టు ఏర్పాటు కోసం వేలాది ఎకరాల భూములను త్యాగం చేశారని విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి
కృష్ణపట్నంలోనే 700 ఎకరాలకు పైగా ఉప్పు కయ్యలు ఉన్నాయి..వాటిని కూడా పోర్టుకు అప్పగించి రైతులకు పరిహారం చెల్లించాలి
2015లో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడే ఉప్పు రైతులకు ఎకరాకు రూ.15 లక్షలు చెల్లించేలా జీఓ కూడా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను
బేస్మెంట్ స్థాయికి పరిమితమైన నేలటూరు ఫిషింగ్ జెట్టీని పూర్తి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది.

# ఏపీలో బీ.సీ లకు తిరిగి రాజ్యాధికారం.. రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమ రా..

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 18:**

2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ప్రస్తుతం 24.15 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి దక్కిందని బీసీ లకు ఈ రాష్ట్రంలో రాజ్యాధికారంలో స్వర్ణ యుగం ప్రారంభమైందని కల్లుగీత కార్మిక ఆర్థిక సంస్థ రాష్ట్రమాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 24.15 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 34 శాతం కు పెంచుతూ రాష్ట్ర శాసనసభలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీల్లో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం పై మరింత విశ్వాసం పెరిగిందని నరసయ్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల్లో 34 శాతానికి అలాగే పట్టణ ప్రాంతాల్లో జరిగే ఎన్నికలకు సంబంధించిన 33.



13 శాతానికి రిజర్వేషన్లను పెంచుతూ చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోందని అన్నారు. ఇకపోతే స్థానిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పెంచుతూ చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశవ్యాప్తంగా ఒక సంచలన నిర్ణయంగా మారిందన్నారు. బీసీలు మహిళల పట్ల తమకున్న చిత్తశుద్ధిని కూటమి ప్రభుత్వం మాటల్లో కాక చేతల్లో చూపించి తమ చిత్తశుద్ధిని చాటుకుందని వెంకట నరసయ్య ప్రశంసించారు. సామాన్యులైన బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ బీసీల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు తెలుగుదేశం పార్టీ గడిచిన 43 సంవత్సరాలుగా దృఢ సంకల్పంతో పనిచేస్తుందని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గొడ్డలి పార్టీ బీసీలు మహిళల పట్ల తమ విధానాలను సరి చేసుకోవాలని సలహా ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు మూకుమ్మడిగా కూటమి ప్రభుత్వానికి అండగా నిలుస్తారని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు.

## 281వ లో బూత్ లో 100శాతం పూర్తైన "ఇంటింటికీ తెలుగుదేశం – ప్రతి ఇంటికి జూలకంటి" కార్యక్రమం : కటికల బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్,కారంపూడి, పల్నాడు జిల్లా, ఆగస్టు 18;**
మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని 281వ బూత్ లో "ఇంటింటికి తెలుగుదేశం – ప్రతి ఇంటికి జూలకంటి డోర్ టు డోర్ కార్యక్రమం"100%విజయవంతం గా పూర్తి చేయటం జరిగిందని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ తెలిపారు.

## సత్య సాయి విద్యా విహార్ కు డిజిటల్ గోడ గడియారం బహుకరణ

**జనసముద్రం న్యూస్, మాచర్ల, ఆగస్టు 18;**
మాచర్ల పట్టణంలోని స్థానిక సత్యసాయి విద్యా విహార్ పాఠశాలకు అల్లం రామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిజిటల్ గోడ గడియారాన్ని ట్రస్ట్ ఛైర్మన్ అల్లం కోటిరెడ్డి పాఠశాల హెచ్ఎం వై.రమాదేవి కు అందజేశారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో డిజిటల్ గోడ గడియారాన్ని అందజేసి పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మాచర్లలో సత్యసాయి విద్యా విహార్ ఫ్రీ ఎడ్యుకేషన్ పాఠశాల ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు విద్యను అందిస్తున్న పాఠశాల యజమాని అల్లం కోటిరెడ్డి అభినందించారు. ఈ



కార్యక్రమంలో జక్కా శ్రీనివాసరావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నరసరావుపేట, ఆగస్టు 18:**
వినుకొండ రోడ్డులోని ఎన్.ఎస్.బి కార్ డెకార్స్‌లో మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు తీవ్రంగా వ్యాపించడంతో అక్కడ ఉన్న నాలుగు కార్లు అగ్నికి ఆహుతయ్యాయి. కార్ డెకార్స్‌లో చెలరేగిన మంటలు పక్కనే ఉన్న బిర్యానీ కేంద్రానికి సైతం వ్యాపించాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.
సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు, ఆస్తి నష్టం, ప్రాణనష్టం తదితర వివరాలు తెలియాల్సి ఉంది.

## కార్యకర్త కుటుంబానికి గౌతమ్ పరామర్శ..!

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18**
మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొంగర ఆంజనేయులు సతీమణి వాసంతి (35) అనారోగ్యం తో మృతి చెందగా.., సమాచారం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో పర్యటించిన ఆయన, మృతురాలి భౌతికకాయానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టీడీపీ సీనియర్



నాయకులు పంగులూరి అంజయ్య, యాగంటి నరేష్, వడ్లవల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్న సమారాధన



**మొగల్తూరు ఆగస్టు 18 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ గ్రామం కందులపాటి వారి మెరకలో వేంచేసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం నందు మంగళవారం నెల షష్టి సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు కందుల పాటి ముత్యాలరావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయాలలో భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ ఏర్పాటు చేశారు.

## సమస్యపై వెంటనే స్పందించిన కరెంట్ లైన్ మెన్ యం.బ్రహ్మం



నాగేశ్వరరావు,పట్లవీడు కరెంట్ ఎల్వర్.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఆగస్టు 18;**
"ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు" అని జనసముద్రంన్యూస్ తెలుగు దినపత్రిక లో వచ్చిన వార్త కు స్పందించిన పట్లవీడు కరెంట్ లైన్ మెన్ యం.బ్రహ్మం మంగళవారం వెంటనే సమస్యను పరిష్కరించటం జరిగింది.
యర్రబాలెం గ్రామంలో కరెంట్ తీగలకు టచ్ అవుతున్న చెట్ల కొమ్మలను ఆయనే దగ్గరుండి నరికించటం జరిగింది. దీంతో సమస్య పరిష్కారం అయింది. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమస్యను పరిష్కరించటటంలో పట్లవీడు గ్రామానికి చెందిన కరెంట్ ఎల్వర్ నాగేశ్వరరావు కూడా సహాయ పడ్డారు.

## వికసిత్ భారత్ అవగాహన కార్యక్రమం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 18/ జనసముద్రం న్యూస్ :**
స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 'వికసిత్ భారత్ – రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ చట్టం, 2025' నిబంధనలు, అమలుపై మంగళవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఎం.పీ.డీ.వో ఎమ్. భారతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చట్టం పట్ల ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి గుర్రాల జ్యోత్స్న, ఎం.పి.టి.సిలు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు మరియు ఏపీఓ బి.వి.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంఘం లి., నెల్లూరు జిల్లా శిక్షణా కార్యక్రమం:

**నెల్లూరు, ఆగస్టు 18, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
వి.సి. & మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ షెడ్యూల్డ్ కులముల సహకార సంఘం లి., తాడేపల్లి వారు నెల్లూరు జిల్లాలోని ఎస్.సి. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించుట నిమిత్తము అనేక శిక్షణా కార్యక్రమములు అమలు చేయుటకు నిర్ణయించినారు. వీటిలో భాగంగా ఇస్రాయిల్ దేశంలో హోం బేస్డ్ కేర్ గివర్ గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన 25 నుండి 45 సంవత్సరముల వయస్సు కలిగిన, జి డి ఏ / ఏఎన్ఎం, జిఎన్ఎమ్, బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బిఎస్సి నర్సింగ్ లెవెల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్ ( సి ఈ ఎఫ్ ఆర్ బీటు 11 లెవెల్ ) నందు శిక్షణ ఇచ్చి ఇస్రాయెల్ లో పనిచేయుట ద్వారా, సుమారుగా నెలకు రూ.1,99,770/- లు సంపాదించుటకు అవకాశం కల్పించు టకు నిర్ణయించినారు.
మరియు, 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ పాస్ అయ్యి మరియు తగు ప్రామాణిక పరిక్షలు ఉత్తీర్ణత సాధించి, తగు ముందస్తు అనుభవం కలిగిన ఎస్.సి. నిరుద్యోగ యువతకు 1. కిసాన్ డ్రోన్ ఆపరేటర్, 2. డ్రోన్ సర్వీస్ టెక్నీషియన్, 3. అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, 4.సోలార్ పివి ఇంస్టాలర్ (సూర్యామిత్రా), 5. ఎలక్ట్రిక్ వెహికల్ మెయిన్టనెన్స్, 6. బ్యూటీ తెరపిస్ట్, 7. ప్లంబర్ జనరల్ కోర్సులలో నైపుణ్య శిక్షణ కల్పించి వారికి ఉపాధి అవకాశములు మెరుగుపరిచుటకు నిర్ణయించినారు.
అర్హత మరియు ఆసక్తి కలిగిన ఎస్.సి. నిరుద్యోగ యువతీయువకులు పై కోర్సులలో శిక్షణ పొందుటకు పూర్తి వివరముల కొరకు వారి యొక్క మండల/ మున్సిపల్ కార్యాలయములో మరియు ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం, నెల్లూరు వారిని (9676013379) సంప్రదించవచ్చును. శిక్షణ పొందుగోరు అభ్యర్థులు పూర్తీ చేసిన దరఖాస్తుతో పాటు వారి కుల ధృవీకరణ పత్రము, విద్య అర్హత, ఆధార్ మరియు రైస్ కార్డు నకళ్ళను జతపరచి స్వయముగా గాని, లేదా ఆఫీస్ ఇ–మెయిల్ edscnellore@gmail.com 4 2 31.08.2026 . ఇస్రాయెల్ నర్సింగ్ దరఖాస్తు మరియు కోర్సుపూర్తి వివరముల కొరకుమీ యొక్క మండల/మున్సిపల్ కార్యాలయములో దరఖాస్తును పొందవచ్చునుస్కిల్ ట్రైనింగ్ దరఖాస్తు మరియు కోర్సుపూర్తి వివరముల కొరకు :మీ యొక్క మండల/మున్సిపల్ కార్యాలయములో దరఖాస్తును పొందవచ్చునని ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు

## కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కు అందజేసిన ఏఐటీయూసి పల్నాడు జిల్లా సమితి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఆగస్టు 18;**
మోడీ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏఐటీయూసి పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి కలెక్టరేట్ వద్దకు కార్మికులతో ర్యాలీగా వెళ్లి మంగళవారం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహా కి ఇవ్వడం జరిగింది. భూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పల్నాడు జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 12వ పి.ఆర్.సి వెంటనే వెయ్యాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, కార్మికులను రెగ్యులర్ చేయాలని, స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి






వేతనాలు పెంచాలి, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి, కనీస వేతనాల బోర్డులో, సంక్షేమ బోర్డులో, కేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి, పని ప్రదేశాలలో మహిళలకు రక్షణ కల్పించి, వివక్షతను అరికట్టాలి, వరస కార్మికులకు రక్షణ కల్పించి, వలస కార్మిక చట్ట అమలు చేయాలి, గిగ్ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, ఆశ వర్కర్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లంకా శాంతి, ఏసుపాదం, అంజిరెడ్డి, మల్లిఖార్జున, వందనం,




బాలయ్య, షేక్ చిన్న జాన్ సైదా, వెంకట్రావు, అప్పారావు, కోటయ్య, అచ్యుత్, అరుణ్ బాబు, గౌస్, సురేష్, అబ్రహాం, జక్రం, డేవిడ్, జి.అనిత, మేరీ, సునీత, లక్ష్మీ, నరసమ్మ, మంగ, కోయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో హెల్మెట్ లేకుండా వాహనాలకు ప్రవేశం లేదు: కలెక్టర్ హిమాన్షు శుక్ల



**రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు**
**ప్రమాదాల్లో క్షతగాత్రులను కాపాడిన వారికి గుడ్ సమారిటన్ ప్రోత్సాహకం రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంపు**

**నెల్లూరు, ఆగస్టు 18: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నగరంలోకి ప్రవేశించే మార్గాల్లో వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి చేయాలని, హెల్మెట్ ధరించని వాహనదారులను నగరంలోకి అనుమతించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పోలీసు అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడంతో పాటు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కమిటీలోని అధికారులకు సూచించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు



చేయడంతో పాటు రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. హైవేలపై రాంగ్ రూట్‌లో వచ్చే వాహనాలను గుర్తించి చర్యలు చేపట్టేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఆ వివరాలను పోలీసులకు అందించాలని అన్నారు.
క్షతగాత్రులకు గోల్డెన్ అవర్‌లో వైద్యం అందించాలి
రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో చేర్పించి, ఒక గంట గోల్డెన్ అవర్‌లో వైద్య చికిత్స అందించేందుకు సహాయం చేసిన వారికి గుడ్ సమారిటన్ ప్రోత్సాహకాన్ని రూ.5 వేల నుంచి రూ.25 వేలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు గురై నిస్సహాయ స్థితిలో ఉన్న బాధితులకు తక్షణ సాయం అందించి వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. ప్రతి ఒక్కరూ తోటివారి ప్రాణాలను కాపాడేందుకు మానవతా దృక్పథంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.
అలాగే ఆసుపత్రిలో చేరిన క్షతగాత్రులను ఈడార్‌లో నమోదు చేసి, పోలీసుల సహకారంతో రూ.1.50 లక్షల వరకు ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తుందని తెలిపారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.
ప్రధాన కూడళ్లలో ఆక్రమణలు తొలగించాలినెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండ్, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్‌హౌస్‌పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా ట్రాఫిక్ సమస్యల నివారణకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.
అలాగే ప్రైవేటు ట్రావెల్ బస్సుల పార్కింగ్ కోసం సర్వోదయ కళాశాల గ్రౌండ్, కేవీఆర్ సమీపంలోని దేవాదాయ శాఖ ఖాళీ స్థలాలను పరిశీలించి, ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.
టోల్‌గేట్ వద్ద టాయిలెట్లు ఉన్నట్లు తెలియజేసే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కావలి సమీపంలో ఉన్న ట్రక్ లేబై సమాచారాన్ని కూడా వాహనదారులకు తెలియజేసేలా సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.
సమావేశంలో చర్చించిన అంశాలకు వచ్చే సమావేశంలోపు పరిష్కార మార్గం చూపించాలని, చేపట్టిన చర్యలపై యాక్షన్ టేకన్ రిపోర్టుతో తదుపరి సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.
తొలుత పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ చందర్ వివరించారు.
ఈ సమావేశంలో ఏఎస్పీలు దీక్ష, సౌజన్య, డీఆర్‌ఓ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లాస్థాయి అధికారులు, ట్రాఫిక్, పోలీసుశాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో నరసాపురం నియోజకవర్గ సమస్యలను ప్రస్తావిస్తున్న ఎమ్మెల్యే నాయకర్

**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
రెండవ రోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ నరసాపురం నియోజకవర్గానికి సంబంధించిన ఫిషింగ్ హార్బర్ అంశాన్ని సభ దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం రూ.470 కోట్ల అంచనా వ్యయంతో నరసాపురం నియోజకవర్గంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినప్పటికీ, అనంతరం పనులు



ప్రారంభించకుండా వదిలివేసి నిర్లక్ష్యం వహించారని బొమ్మిడి నాయకర్ సభలో పేర్కొన్నారు. తీర ప్రాంతంలో ఉన్న నరసాపురం నియోజకవర్గానికి ఫిషింగ్ హార్బర్ ఎంతో కీలకమని, హార్బర్ నిర్మాణం పూర్తయితే మత్స్యకారులకు మెరుగైన మౌలిక వసతులు అందడంతో పాటు స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయనితెలిపారు. ముఖ్యంగానియోజకవర్గంలోని సుమారు 30,000 మంది మత్స్యకారులకు ఈ ఫిషింగ్ హార్బర్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రయోజనం కలుగుతుందని వివరించారు. అందువల్ల నరసాపురం ఫిషింగ్ హార్బర్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి, పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రిని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కోరారు.

# 673, 975జివో లను రద్దు చేయాలి



జనసముద్రం న్యూస్, జీవీఎంసీ ధర్నా చౌక్,ఆర్టిసి కాంప్లెక్స్,విశాఖపట్నం,ఆగస్టు19,

కార్మికుల ఉపాధి దెబ్బ తీసే 673, 975 జిఓ లను రద్దు చేయాలని రిలే నిరాహార దీక్షలు 2వ రోజు యూజీడి, పారిశుద్ధ్యం, వెటర్నరీ 222 మంది కార్మికులు వైజాగ్ గాంధీ విగ్రహం పార్క్, ధర్నా చౌక్ వద్ద కు హాజరయ్యారు. జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గొలగాని అప్పారావు ఉపాధ్యక్షులు అధ్యక్షత వహించారు. తుట్టా నూక రాజు, అధ్యక్షులు ఉరుకూటి రాజు ప్రధాన కార్యదర్శి. మాట్లాడుతూ, అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా మున్సిపల్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించి హైకోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ, పిల్లలకు ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు అమలు, హెల్త్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చ కు పెట్టి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు రాయబారాలు, చేశామన్నారు. జివియంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్గా 19వ తేదిన బుధవారం, ఉ,. 11గం ,. లకు జివియంసి మెయిన్ ఆఫీస్ వరకు ర్యాలీ, ప్రదర్శన ఉంటుంది జివియంసిలో ఉన్న కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ వర్కర్స్ అన్ని సెక్షన్ల వారు పాల్గొని మిగిలి ఉన్న రిటైర్మెంట్ లేదా డెత్ పోస్టు భర్తీ చెయ్యాలని డిమాండ్స్ సాధనకే 3వ రోజు ముగింపు రిలే నిరాహార దీక్షలలో పెద్ద సంఖ్యలో పాల్గొని జై పదం చేయాలని పిలుపునిచ్చారు. ముద్దాడ ప్రసాద్, జే. ఆర్. నాయుడు, నక్క నాగరాజు, గణేష్, ఈశ్వరరావు, ఆదినారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కార్యకర్త కుటుంబానికి గౌతమ్ పరామర్శ.





జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18

మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త కొంగర ఆంజనేయులు సతీమణి వాసంతి (35) అనారోగ్యం తో మృతి చెందగా.., సమాచారం తెలుసుకున్న టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో పర్యటించిన ఆయన, మృతురాలి భౌతికకాయానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి అంజయ్య, యాగంటి నరేష్, వడ్లవల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# సీతానగరం రోడ్లకు మహర్దశ: గోదావరి పుష్కర పనులకు శ్రీకారం

తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 18/ జనసముద్రం న్యూస్ :

2027 గోదావరి పుష్కరాల సందర్భంగా సీతానగరం మండలంలో రోడ్ల అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంజూరైన రోడ్ల అభివృద్ధి పనుల వివరాలు ఎలా ఉన్నాయి. వంగలపూడి , రామచంద్రాపురం,ఇనుగంటివారి పేట,కాటవరం,పురుషోత్తపట్నం, బొబ్బిల్లంక, మరియు జాలిముడి గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మించనున్నారు. మునికూడలి నుండి కాటవరం-కూనవరం రోడ్డు వరకు, అలాగే కాటవరం నుండి కూనవరం వరకుబీటీరోడ్లనిర్మాణపనులుచేపడుతున్నారు.వంగలపూడినుండి చిన్నకొండేపూడి-పెద్దకొండేపూడి రోడ్డును కలిపే రహదారితో పాటు రఘుదేవపురంలో ఎన్టీఆర్ విగ్రహం నుండి ఘాట్ వరకు డబ్ల్యూబీఎమ్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.

# బీసీల సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం.

# 34 శాతం రిజర్వేషన్ పై జూలకంటి హర్షం

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం బీసీల సాధికారతకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఆనాడు ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. హామీలు ఇవ్వడమే కాకుండా వాటిని అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు చూపే చిత్తశుద్ధి ఆదర్శప్రాయమన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు చెప్పారని.., అదే సిద్ధాంతాన్ని చంద్రబాబు ముందుకు తీసుకెళ్తాన్నారని వివరించారు. 2024 కూటమి గెలుపులో బీసీలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ 24.5 శాతానికి తగ్గించగా ..



దాదాపు 17 వేల మంది బీసీ వర్గాల వారు నాయకత్వానికి దూరమయ్యారని వాపోయ్యారు. ఆనాటి పరిస్థితుల నుంచి పరిష్కారం చూపుతూ.. బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత, సాధికారత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల కోటాలో బీసీలకు స్పష్టమైన రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతోందని జూలకంటి పునరుద్ఘాటించారు.

# సిఎం చంద్రబాబు నాయుడు

# నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాంబాబు యాదవ్



జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగస్టు 18;

బీసీలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. 34% రిజర్వేషన్లు కల్పించాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయానికి బీసీ వర్గాల తరఫున పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు యాదవ్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. బీసీల అభ్యున్నతికి అండగా నిలుస్తూ, వారి హక్కుల కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బీసీల అభివృద్ధే లక్ష్యం బీసీల హక్కులే మా నినాదం.. అని రాంబాబు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా కార్తికేయ వర్మ జన్మదిన వేడుకలు

# పుట్టినరోజు సందర్భంగా మొగల్తూరులో పలు సేవా కార్యక్రమాలు

మొగల్తూరు ఆగస్టు 18 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్



మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి వీరవల్లి శ్రీనివాసులు అచ్చుతామణి దంపతుల మనవడు ఐనంపూడి జస్విక్ కార్తికేయ వర్మ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వరం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తికేయ వర్మ చే ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పులిహార కేక్ పంపిణీ చేశారు. అలాగే గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తోటి విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఐనంపూడి రామచంద్ర రాజు, బాల నాగ వెంకట సత్య దుర్గా జ్యోతి, ఐనంపూడి సత్యవతి, పణి శ్రావణి సుబ్రహ్మణ్యేశ్వర గ్రామస్తులు మల్లులు నాగరాజు గుత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు. జస్విక్ వర్మ పుట్టినరోజు వేడుకలకు ప్రతి ఏట ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తాతయ్య వీరవెల్లి శ్రీనివాసులు పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్ హిమాన్ష్ను శుక్ల

**- ఎన్‌కార్డ్ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, నిరోధక చర్యలపై సమీక్ష**
**- గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం**
**- 2025-2026లో ఇప్పటివరకు 50 ఎన్‌డీపీఎస్ కేసులు.. 162 మంది అరెస్టు**
**- 879.5 కిలోల డ్రై గంజాయి స్వాధీనం, 21 వాహనాలు సీజ్ :**
**ఎస్పీ డా. అజిత వేజెండ్ల**





నెల్లూరు, ఆగస్టు 18: జన సముద్రం జిల్లా ప్రతినిధి

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్ష్ను శుక్లా అధికారులను ఆదేశించారు.

మంగళవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎన్‌కార్డ్ ( ఎన్ సి ఓ ఆర్ డి ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులు, అరెస్టులు, స్వాధీనం చేసుకున్న గంజాయి, సీజ్ చేసిన వాహనాల వివరాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ అజితా వేజండ్ల జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి చేపడుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు, కేసుల వివరాలను సమావేశంలో వెల్లడించారు. 2025 సంవత్సరంలో 41 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 129 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసుల్లో 546.085 కిలోల డ్రై గంజాయి, 0.527 లీటర్ల లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకుని 16 వాహనాలను సీజ్ చేసినట్లు వివరించారు.

2026లో ఆగస్టు 17వ తేదీ వరకు 9 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 33 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసుల్లో 333.407 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని 5 వాహనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు.

దీంతో 2025, 2026 సంవత్సరాల్లో ఆగస్టు 17వ తేదీ వరకు జిల్లాలో మొత్తం 50 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు కాగా, 162 మంది నిందితులను అరెస్టు చేశారు. మొత్తం 879.5 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకుని 21 వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ వివరించారు.

గత ఎన్‌కార్డ్ సమావేశం నుంచి 2026 ఆగస్టు 17వ తేదీ వరకు జిల్లాలో 3 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసుల్లో 314.545 కిలోల కాంట్రాబాండ్‌ను స్వాధీనం చేసుకుని ఒక వాహనాన్ని సీజ్ చేసినట్లు వివరించారు. పునరావృత నేరస్తులు ఎవరూ గుర్తించబడలేదని, ఒక కేసులో పీఐటీ ఎన్‌డీపీఎస్ చట్టం కింద చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై సమగ్ర కార్యాచరణ సమావేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన కేసులపై దర్యాప్తు, ఆర్థిక లావాదేవీల పరిశీలన, అక్రమ ఆస్తుల గుర్తింపు, మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను విచ్ఛిన్నం చేసే చర్యలపై చర్చించారు.

అలాగే మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, హిస్టరీ షీట్ల నిర్వహణ, విద్యా సంస్థల పరిసరాల్లో భద్రతా చర్యలను బలోపేతం చేయడంపై సమీక్షించారు.

పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, తనిఖీలు ముమ్మరం చేయడం, హెల్ప్‌లైన్ సేవలపై ప్రచారం కల్పించడం, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్య, సంక్షేమ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని, యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా ముందస్తు అవగాహన, నివారణ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. డ్రగ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేయాలన్నారు.

సమావేశంలో ఏఎస్పీలు దీక్ష, సౌజన్య, డిఆర్వో విజయ్ కుమార్, డిఎంహెచ్వో డా. సుజాత సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆటంకం కలిగిస్తే సహించేది లేదు నిరాధారణ ఆరోపణలు చేస్తే తాట తీస్తాం ..ఆకాశరామన్న వార్తలకు బెదిరేదిలేదు: టీడీపీ నేతలు

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఆగస్టు 18



విజయపురిసౌత్: అధికార పార్టీ నేతలపై నిరాధారణ కథనాలతో పర్యాటక ప్రాంతమైన విజయపురిసౌత్ లో అభివృద్ధి ని అడ్డుకొని అలజడులు సృష్టించాలని చూస్తే సహించేది లేదని టీడీపీ నేతలు హెచ్చరించారు. మంగళవారం విజయపురిసౌత్ లో టీడీపీ నేతలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.టీడీపీ స్థానిక ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఓ దిన పత్రిక లో అధికార పార్టీ నేతలపై నిరాధారణ ఆరోపణలు,తప్పుడు కథనాలతో ఆకాశరామన్న వార్తలు ప్రచురిస్తూ స్థానికులకు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే జులకంటి బ్రహ్మానందరెడ్డి చొరవతో విజయపురిసౌత్ లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు జరుగుతుంటే కొంతమంది మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అనుచరులు ఓర్వలేకపోతున్నారన్నారు.వైసీపీ నాయకులతో అంటకాగుతున్న స్థానిక టీడీపీ నేత అధికార పార్టీ నాయకులపై బురద జల్లే కార్యక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. వైసీపీ నేతలతో కలిసి అసత్య కథనాలు ప్రచురిస్తూ బురద చల్లాలని చూస్తే తాట తీస్తామన్నారు.మట్టి,ప్రభుత్వ క్వార్టర్ లు, భూములు,సీసీ రోడ్లపై వరుస అసత్య కథనాలు ప్రచురిస్తున్న ఆకాశరామన్న వార్తలకు భయపడేది లేదన్నారు.దమ్ము ధైర్యం ఉంటే తప్పుడు కథనాలపై బహిరంగ చర్చకు వచ్చి నిరూపించాలని సవాలు విసిరారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,బొబ్బిలి చంద్రశేఖర్,మైలపల్లి అప్పలరాజు,షేక్ మస్తాన్,సిహెచ్ అప్పలరాజు,గంటా ధనుంజయ రావు,అన్వర్,చేపల భూలోక,రమేష్ నాయుడు,బాషా,రావుల శ్రీను,ఏసు తదితరులు పాల్గొన్నారు.

# గింజర్తి గ్రామంలో పునఃప్రారంభమైన పాఠశాల

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 18



అల్లూరి జిల్లా కొయ్యూరు గింజర్తి గ్రామంలో గతంలో 5వ తరగతి వరకు కొనసాగిన పాఠశాల తిరిగి పునఃప్రారంభమైంది. 2025లో విద్యాశాఖ నూతన మార్గదర్శకాల ప్రకారం చింతలపూడి గ్రామంలోని పాఠశాలను మోడల్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయడంతో గింజర్తి పాఠశాలలోని 3వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులను చింతలపూడి పాఠశాలలో విలీనం చేశారు.దీంతో తమ పిల్లల విద్య, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకున్న గింజర్తి గ్రామ ప్రజలు పాఠశాలను గ్రామంలోనే కొనసాగించాలని కోరుతూ పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ఎస్పీ, జిల్లా కలెక్టర్, ఎంఈఓతో పాటు సంబంధిత అధికారులు సమస్యనుఉన్నతాధికారులదృష్టికితీసుకెళ్లారు.అనంతరం ప్రభుత్వం నుంచి గింజర్తి గ్రామంలో పాఠశాలను కొనసాగించేందుకు ఆదేశాలు రావడంతో పాఠశాలను తిరిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కొయ్యూరు సీఐ శ్రీనివాస్, ఎంఈఓ సింహాచలం, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్య ప్రాముఖ్యత, బాలికల విద్య, సైబర్ నేరాల నివారణ, మహిళలపై నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, గంజాయి మరియు అక్రమ సారా వల్ల కలిగే అనర్థాలపై గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులకు అవగాహన కల్పించారు.

పిల్లల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# విదేశీ గడ్డపై త్రివర్ణ పతాకం... ఇప్పుడు ఏలూరు గడ్డపై విజయగర్వం!

# పుష్ప గుచ్ఛంతో అభినందిన కాపుదాసి రవికుమార్

జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 18



దేశ ఖ్యాతిని ప్రపంచ వేదికపై చాటుతూ... ప్రతికూల పరిస్థితులను ఎదిరించి మంచు పర్వతాన్ని అధిరోహించి జాతీయ పతాకాన్ని రెపరెపలాడించిన ఏలూరు రూరల్ ఎస్సై వి. వెంకటేశ్వరరావు తన సాహస యాత్రను విజయవంతంగా ముగించుకుని ఈరోజు ఉదయం ఏలూరు చేరుకోన్నారు. ఏలూరు చేరుకున్న వి.వెంకటేశ్వరావు ను దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద కలిసి పుష్ప గుచ్ఛంతో అభినందించారు.మౌంట్ ఎల్బ్రస్‌పై 100 మీటర్ల పొడవైన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన అరుదైన ఘనత ఆయన సొంతం చేసుకున్నారు. ఇది కేవలం ఒక సాహస యాత్ర కాదు... దేశభక్తి, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి నిదర్శనం.

పోలీస్ విధుల్లో నిత్యం ప్రజల భద్రత కోసం పనిచేస్తూనే మరోవైపు ఇంతటి సాహసోపేతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించడం ప్రత్యేక ప్రశంసలకు దారితీస్తోంది. ఎత్తైన పర్వతం కఠినమైన వాతావరణం ఎన్నో సవాళ్లు అయినా వెనక్కి తగ్గకుండా “దేశం కోసం ఏదైనా సాధించాలి” అనే సంకల్పంతో ముందుకు సాగారు వెంకటేశ్వరరావు.

విదేశీ గడ్డపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... తిరిగి స్వదేశానికి వచ్చిన ఆయనను ఏలూరు ప్రజలు ఘన స్వాగతం పలికారు.

ఈరోజు ఉదయం ఏలూరు చేరుకోన్న సాహసవీరుడికి స్వాగతం పలికేందుకు పోలీస్ శాఖతో పాటు అభిమానులు, ప్రజలు ఆసక్తిగా ఎదురువచ్చారు

ఒక పోలీస్ అధికారి ఒక పర్వతారోహకుడు ఒక దేశభక్తుడు మూడు పాత్రల్లోనూ తనదైన ముద్ర వేసిన వి. వెంకటేశ్వరరావు రానున్న రోజుల్లో మరిన్ని సాహసాలు చేసి మరిన్ని విజయలు పొందాలని దళిత ప్రజా సమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుడిపూడి రమేష్,ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కాగిత డేవిడ్ రత్నం,ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షులు బత్తుల అశోక్,ఏలూరు నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు కాకర్ల రతన్ కుమార్ పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం,ఆగస్టు 19,2026

# టీడీపీ సేవలో 90ఏళ్ల నిత్య యవ్వనుడు పరంధామయ్య

- టీడీపీ కార్యకర్తలకు పరంధామయ్య ఆదర్శమన్న సీఎం చంద్రబాబు...
- బాబును గుడ్లవల్లేరుకు అన్నా క్యాంటిన్‌ను కోరిన పరంధామయ్య...
- కలెక్టరేట్‌లో అన్నా క్యాంటిన్ ఫైల్, స్థల సేకరణ సంసిద్ధం...
- సీఎం రిలీఫ్ ఫండ్, అన్నా క్యాంటిన్‌కు పరంధామయ్య రూ.లక్ష విరాళం...



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.18.**

సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి సాయపడవోయ్ అన్న ఆర్యోక్తిని నిజం చేస్తున్నారు .గుడ్లవల్లేరుకు చెందిన ఈ టీడీపీ సీనియర్ నాయకుడు, విశ్రాంత ఉపాధ్యాయుడు సూరపనేని పరంధాయ్య. టీడీపీ కార్యకర్తలకే గాక ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రుల సమావేశంలో సైతం ఆ 90ఏళ్ల పరంధామయ్య నిత్యం పార్టీ కోసం చేస్తున్న పనితీరును ఆదర్శంగా చూపించారు సీఎం చంద్రబాబు. దీనితో టీడీపీ కార్యకర్తలకు పరంధామయ్య మాస్టారు హాట్ టాపిక్‌గా మారారు. ఇటీవల గుడివాడలో జరిగిన పార్టీ సమావేశంలో ఎన్నాళ్ల నుంచో నిర్విరామంగా పార్టీ కోసం పని చేస్తున్నారు...మీకేం కావాలో కోరుకోమని పరంధామయ్యను సీఎం బాబు వరమిచ్చారు. తనకు ఏమీ వద్దని...తనకే పదిమంది పేదలను పోషించే శక్తి ఉందన్న నిస్వార్థపరుడు సూరపనేని. కాని పేదలకు తమ గుడ్లవల్లేరుకు మాత్రం అన్నా క్యాంటిన్ అవసరత ఉందని పరంధామయ్య కోరారు. తన కోసం అడగమంటే...పేదల కొరకు కోరిన పరంధామయ్య కోర్కెను బాబు తీర్చారు. వెంటనే అన్నా క్యాంటిన్‌ను గుడ్లవల్లేరుకు ఇవ్వాలని ఫైల్‌పై ఆయన సంతకం చేసి కలెక్టర్‌కు అప్పగించారు. ఈ క్యాంటిన్ నిర్మాణానికి సంబంధించిన స్థల సేకరణ కూడా చేశారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ పాఠశాల 1 ప్రాంగణంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొసరాజు బాపయ్యచౌదరి, ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు పోలవరపు వెంకట్రావు, ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్ ఈ క్యాంటిన్‌కు స్థలాన్ని కూడా కేటాయించారు.

**పరంధామయ్యకు ఎమ్మెల్యే వెనిగండ్ల కితాబు...**

సీఎం చంద్రబాబు వద్ద ఒక మంచి పార్టీ కార్యకర్తగా ఆదర్శనీయంగా నిలిచినందుకు పరంధామయ్యకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కితాబును ఇచ్చారు. సీఎం చంద్రబాబు పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్నపుడు అద్భుతంగా పార్టీ గూర్చి మాట్లాడినందుకు పరందామయ్యను ఎమ్మెల్యే రాము మెచ్చుకున్నారు. తన సొంతం కోసం సీఎం బాబు వద్ద కోరుకోకుండా పేదల ఆకలిని తీర్చేందుకు అన్నా క్యాంటిన్ మంజూరు చేయాలని కోరిన పరంధామయ్య చరిత్రలో ఉండిపోతారన్నారు. తనతో పాటు ఆయన భార్య సీఎం రిలీఫ్ ఫండ్‌తో పాటు అన్నా క్యాంటిన్ నిర్వహణకు లక్ష రూపాయిలు సహాయం చేయటం హర్షణీయమని చెప్పారు. చంద్రబాబు వెంటనే గుడ్లవల్లేరుకు అన్నా క్యాంటిన్ మంజూరు చేస్తున్నాని పరంధామయ్య వల్లనే ప్రకటించారని తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం సీఎం చంద్రబాబు పార్టీ ముఖ్యనాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలతో నిర్వ హించిన కాన్ఫరెన్స్ గ్రూప్ కాల్లో సైతం గుడివాడలో సూరపనేని పరందామయ్య మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారని పేర్కొన్నారు. సూరపనేని నిస్వార్థంగా ఆయన కోసం కాకుండా సేవ కోసం అంకితమైన విధానాన్ని ప్రశంసిస్తూ ప్రస్తావించారని ఎమ్మెల్యే రాము తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లిన టీడీపీ నాయకులు.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మరియు మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఆదేశాల ప్రకారం ద్వారకాతిరుమల మండలం, ద్వారకాతిరుమల గ్రామంలో మంగళవారం ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ డోర్-టూ-డోర్ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే, స్థానిక ప్రజల సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకుంటూ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రధాన ధ్యేయం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.18.**





ప్రజారోగ్యమే ప్రధాన ధ్యేయంగా పారిశుధ్య చర్యలను చేపడుతున్నామని గుడ్లవల్లేరు గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో పందుల యజమానులను స్థానిక గ్రామ పంచాయితి కార్యాలయానికి ఆయన పిలిపించారు. గ్రామంలో పందులను తిరగకుండా తగిన చర్యలను తీసుకోవాలని పెంపకందారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వెంటనే చర్యలను చేపట్టిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ పందులను పట్టించి నివాసాల మధ్య నుంచి దూరంగా వాటిని తరలించేశారు.

# వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన టి. డి. పి. ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది ఆగస్టు 18**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ వర్ల రామయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఇరువురు నాయకులు పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. కొయ్యూరు మండలంలో పార్టీ కార్యకలాపాల తీరు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. పార్టీ అధిష్ఠానం సూచనలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగాతీసుకెళ్లేందుకుకార్యకర్తలుసమన్వయంతో పనిచేయాలని చర్చించినట్లు సమాచారం. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ఎమ్మెల్సీగా వర్ల రామయ్య ఎంపికపై.... గుడివాడ ఎమ్మెల్యే రాము, టిడిపి ఎమ్మెల్యేల హర్షం

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.18.**





మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్యను కలిసి... అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు రామయ్యకు ఆత్మీయ సత్కారం చేసిన....

ఎమ్మెల్యేలు వెనిగండ్ల,వర్ల, కాగిత,ఎమ్మెస్‌వర్ల రామయ్య రాజకీయ అనుభవం, పార్టీ సేవలను కొనియాడిన ఎమ్మెల్యేలు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఎంపిక కావడంతో పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహా పలువురు ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు.

మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్యను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తదితరులు కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వర్ల రామయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు.

ఎమ్మెల్సీగా ఎంపికైన వర్ల రామయ్యకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు...

ఆయన రాజకీయ అనుభవం, పార్టీకి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేలతో వర్ల రామయ్య కొద్దిసేపు రాజకీయ అంశాలపై ముచ్చటించారు.

పార్టీకి ఎప్పటి నుంచో విశ్వసనీయంగా సేవలందిస్తున్న వర్ల రామయ్యకు ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే,ప్రజలకు భవిష్యత్తు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గిడ్డి ఈశ్వరి



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 18**

అల్లూరి జిల్లా కొయ్యురు కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. కొయ్యూరు మండలం దౌనూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గిడ్డి ఈశ్వరి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈశ్వరికి గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థిక సహకారం అందిస్తోందన్నారు. సంక్షేమంతో పాటు గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకల దేవి, సీనియర్ కార్యకర్త రేమల జగన్, బూత్ కన్వీనర్ సురేష్, ఆదిలక్ష్మి, భద్రమ్మతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆత్మబంధువు క్రిష్ణారెడ్డి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. ఆగస్టు.18.**



మండలంలోని పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబనకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు వారికి ఆత్మబంధువుగా నిలుస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడుకు చెందిన రుక్మిణీకుమారికి రూ.49,500తో జీవనోపాధిగా టిఫిన్ హోటల్ యూనిట్‌ను ఏపీఎంఏఎస్ ద్వారా అందజేశారు. అలాగే వేమవరానికి చెందిన మహ్మద్ మునీరునీసాకు రూ.60వేల విలువైన వాటర్ సర్వీసింగ్ యూనిట్‌ను అందించారు.

పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని పెన్నేరు రమేష్, రాంబాబు, మహిళా పోలీస్ రాజ్యలక్ష్మి, బంగారు మిత్ర పుల్లేటి సాయి ప్రియాంక తెలిపారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జాతీయ ప్రతిజ్ఞ



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 18**

అల్లూరి జిల్లా కొయ్యురు జీవితం చాలా విలువైనది భవిష్యత్తు అనేది మనము జీవితంలో తీసుకున్న మంచి నిర్ణయాలతో ఆధారాపడి ఉన్నది నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు ప్రభుత్వ అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల మంగళవారం మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా జాతీయ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. జంతుశాస్త్ర విభాగం లెక్చరర్, కార్యక్రమ కోఆర్డినేటర్ డా. టి. శశికళ పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలవ్యతిరేక జాతీయ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే ప్రభావాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పక్కాగా మెనూ పాటించాలి

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.ఆగస్టు.18.**



మధ్యాహ్న భోజనంలో పక్కాగా మెనూ పాటించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, ఎంఈఓ 1 సుగుణారావు తెలిపారు. మంగళవారం విన్నకోట జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. ప్రభుత్వ నియమ నిబంధల మేరకు భోజన వసతిలో ఎలాంటి పొరబాట్లకు తావిచ్చినా...నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్యక్రమంలో హెచ్ఎమ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# జెన్కోలో కెనాల్ లీకేజీ వాటర్ పరిశీలించిన అధికారులు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 18**

విజయపురిసౌత్: సాగర్ ప్రాజెక్ట్ కుడి జల విద్యుత్ కేంద్రాన్ని అధికారులు మంగళవారం పరిశీలించారు.

జలవనరుల శాఖ సెంట్రల్ డిజైనింగ్ ఆర్గనైజేషన్ సీ ఈ విజయ భాస్కర్,ఎన్ఎస్పి సీ ఈ కె.రమేష్ నేతృత్వంలో మెయిన్ కెనాల్ నుంచి కుడి జల విద్యుత్ కేంద్రంలోకి వస్తున్న లీకేజీ వాటర్ ను పరిశీలించారు.గతంలో కెనాల్ బెడ్ కొట్టుకుపోవడంతో వాల్ దెబ్బతిందని మరమ్మతులు చేపట్టాలని ఉద్యోగులు వివరించారు.అనంతరం కుడి కాలువ ను పరిశీలించారు

ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లు కిషోర్,వెంకటరత్నం,వెంకట రమణ,ఈఈ లు రమేష్ ,మల్లికార్జునరావు,మురళి కృష్ణ, సత్యనారాయణ,కేధర్ రెడ్డి,డి ఈ లు రాజారెడ్డి,రేవతి,స్వరూప రాణి,ఏఈ లు శివ ,హిమబిందు,భవిష్య లహరి తదితరులు పాల్గొన్నారు

# ఎలక్ట్రిక్ ఆటోలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 18/ జనసముద్రం న్యూస్:**



పర్యావరణ పరిరక్షణ, పారిశుధ్య మెరుగుదలే లక్ష్యంగా సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మంగళవారం ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. పురుషోత్తపట్నం, వంగలపూడి, జాలిమూడి, ఇనుగంటివారిపేట, ముగ్గళ్ళ, మునికూడలి, కాటవరం పంచాయతీలకు వీటిని అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేగంగా సేకరించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ఇంధన ఖర్చులు కలసిరావడంతో పాటు పంచాయతీల ఆదాయం ఆదా అవుతుందని, కాలుష్య సమస్య కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram